పోరు తెలంగాణ
పత్రిక ప్రకటనల కోసం
మరియు
చందాదారులుగా
చేరండి చేర్పించండి
వివరాలకు
సంప్రదించండి సెల్
8555918136

పోరు తెలంగాణ
డిజిటల్ తెలుగు దినపత్రిక




కరీంనగర్ సంపుటి: 11 సంచిక: 322 శనివారం 05-09-2026 ఎడిటర్: కొండ ప్రవీణ్ కుమార్ పేజీలు: 04 వెల: 04

రామ మందిర ట్రస్టుకు కొత్త సీఈవో

## స్పందించిన అసదుద్దీన్ ఒవైసీ



- రామ మందిర నిధుల చోరీపై సిట్ నివేదికను బయటపెట్టాలని డిమాండ్
- ప్రజల భక్తిని అపహాస్యం చేసి కోట్లు దోచుకున్నారని విమర్శ
- తెలంగాణ ఓటర్ల జాబితా సవరణలపై ప్రజలకు కీలక సూచనలు
- ఓటర్లను చనిపోయినట్లు తప్పుగా చూపిస్తున్నారని ఆరోపణ

అయోధ్య రామ మందిర నిర్మాణానికి అందిన విరాళాల్లో జరిగిన

2 లో..

## మోదీని అడిగే దమ్ముందా?..
## తెలంగాణ బీజేపీ నేతలకు పొన్నం సవాల్



- మోదీని కలిసి తెలంగాణ హక్కులు అడగాలని సూచన
- కేంద్ర నిధులు, ప్రాజెక్టులపై ప్రశ్నించాలని డిమాండ్
- తెలంగాణకు నిధుల విషయంలో అన్యాయం జరుగుతోందని ఆరోపణ
- మెట్రో, నవోదయ, కేంద్రీయ పాఠశాలల అంశాలు ప్రస్తావన
- ఆర్ఆర్ఆర్ ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వాలని డిమాండ్

2 లో..

# దేశభక్తిలో మోదీ, అమిత్ షాలకు అసద్ తక్కువేమీ కాదు

- ఎంఐఎం దేశ వ్యతిరేకమనేది దుష్ప్రచారమన్న రేవంత్
- ఓల్డ్‌సిటీ అభివృద్ధిపై అసద్, అక్బర్‌తో చర్చించానని వెల్లడి
- అసద్ సూచించిన అభివృద్ధి పనులను వెంటనే మంజూరు చేయాలని ఆదేశం
- పాతబస్తీ పేదలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామని హామీ
- హైదరాబాద్‌లో లక్ష ఇళ్లు నిర్మించడమే లక్ష్యమని వెల్లడి



ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీపై సీఎం రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. దేశభక్తి విషయంలో ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షాలకు అసదుద్దీన్ ఒవైసీ ఏమీ తక్కువ కాదన్నారు. అసద్, ఎంఐఎం దేశానికి వ్యతిరేకమంటూ జరుగుతున్న ప్రచారం దుష్ప్రచారం మాత్రమేనని చెప్పారు. సైదాబాద్ స్టీల్ బ్రిడ్జిని సీఎం గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన.. అసదుద్దీన్‌కు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు ఉందన్నారు. ఓల్డ్‌సిటీ అభివృద్ధిపై తాను అసదుద్దీన్, అక్బరుద్దీన్‌తో చర్చించినట్లు తెలిపారు.

### గత ప్రభుత్వంపై విమర్శలు

సైదాబాద్ స్టీల్ బ్రిడ్జికి గత ప్రభుత్వం కొబ్బరికాయ కొట్టిందే తప్ప ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని రేవంత్‌రెడ్డి విమర్శించారు. తాను ముఖ్యమంత్రి అయిన తర్వాతే పనులు ముందుకు సాగాయని చెప్పారు. ఇన్నేళ్లలో ఎంతమంది ముఖ్యమంత్రులు ఓల్డ్‌సిటీకి వచ్చారో చెప్పాలని ప్రశ్నించారు. పాతబస్తీ గల్లీల్లోకి

2లో

36 వేల కి.మీ ఎత్తు

## నుంచి భారత్‌పై నిఘా

ఈఓఎస్-05తో ఇస్రో భారీ ప్రయోగం!



2 లో..

- సెప్టెంబర్ 4న ఈఓఎస్-05 ప్రయోగం
- తెల్లవారుజామున 2.55 గంటలకు లాంచ్
- జీఎస్ఎల్వీ-ఎఫ్17తో ఉపగ్రహ ప్రయోగం
- దాదాపు 36 వేల కి.మీ. ఎత్తులో నిఘా
- సరిహద్దులు, తీరాలపై నిఘాకు ఉపయోగం

## జైశంకర్‌తో భేటీ.. భారత్‌కు జెలెన్‌స్కీ కృతజ్ఞతలు!



- జెలెన్‌స్కీతో జైశంకర్ కీలక భేటీ
- యుద్ధం ముగింపుపై ప్రధానంగా చర్చ
- భారత్‌కు కృతజ్ఞతలు తెలిపిన జెలెన్‌స్కీ
- బ్లాక్ సీ పరిస్థితిపైనా చర్చ
- శాంతి ప్రక్రియలో భారత్ పాత్రపై ఉక్రెయిన్ ఆశలు



2 లో..

## 'వాళ్లు బాత్‌రూమ్‌కు వెళ్లినా మాకు తెలిసిపోతుంది'

- ★ ఇరాన్‌పై ట్రంప్ సంచలన వ్యాఖ్యలు
- ★ ఇరాన్‌పై అమెరికా నిఘా పూర్తిస్థాయిలో ఉందన్న ట్రంప్
- ★ అవసరమైతే మరోసారి దాడి చేస్తామని హెచ్చరిక
- ★ హర్మూజ్‌పై తమకు బలమైన పట్టు ఉందని వెల్లడి
- ★ ఇరాన్ తాజా దాడుల్లో 18 మంది మృతి
- ★ అమెరికా స్థావరాలపై ఇరాన్ ప్రతిదాడులు

# 'ఏ దేశమూ ఇరాన్‌కు సహాయం చేయకూడదు'

- ఇరాన్‌తో వాణిజ్యంపై భారత్‌కు అమెరికా పరోక్ష హెచ్చరిక!
- భారత్-ఇరాన్ మధ్య వాణిజ్య ఒప్పందం వార్తలను ఖండించిన అమెరికా
- ఇరాన్‌కు సాయం చేసే దేశాలపై ఆంక్షలు విధిస్తామని మార్కో రూబియో హెచ్చరిక
- ప్రధాని మోదీ, ఇరాన్ అధ్యక్షుడు భేటీ అయిన నేపథ్యంలో అమెరికా వ్యాఖ్యలు
- ఇరాన్‌ను అణుశక్తిగా మారకుండా నిరోధించడమే తమ లక్ష్యమన్న ట్రంప్ సర్కార్
- అమెరికాను ఎదుర్కొనేందుకు కొత్త వ్యూహంతో వస్తున్నామన్న ఇరాన్



2లో

# భవిష్యత్తులో ఇలాంటి తప్పులు పునరావృతం కాకూడదని ఆదేశం

- అధికారిక కార్యక్రమాలు, ప్రారంభోత్సవ ప్రకటనల్లో మంత్రుల ఫొటోలు లేకపోవడం సరికాదు: చంద్రబాబు
- వెలిగొండ, పోలవరం ఎడమ కాలువ ప్రకటనల్లో కనిపించని మంత్రి నిమ్మల ఫొటో
- నిమ్మల ఫొటోను ముద్రించకపోవడాన్ని తప్పుబట్టిన చంద్రబాబు



2లో

ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలు, ప్రారంభోత్సవ ప్రకటనల్లో ప్రొటోకాల్ ఉల్లంఘనలు చోటుచేసుకోవడంపై ఏపీ

## ఆ ఘనత వైఎస్సార్‌దే



- వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా పవన్ పాత వీడియోను తెరపైకి తెచ్చిన కాంగ్రెస్
- సెజ్‌ల ఏర్పాటు ఘనత వైఎస్సార్‌దేనని పవన్ చెప్పిన మాటల ప్రస్తావన
- గతేడాది కాకినాడ సభలో డిప్యూటీ సీఎం పవన్ చేసిన వ్యాఖ్యలివి
- వైఎస్సార్ చేసిన పనుల బలాన్ని పవన్ మాటలే చెబుతున్నాయన్న కాంగ్రెస్

- మిగతా 2 లో

## అక్టోబర్ నెలలోనే స్థానిక ఎన్నికలు, కొత్త పింఛన్లు



- రాష్ట్ర మంత్రులతో సమావేశమైన నారా లోకేశ్
- స్థానిక ఎన్నికలను వాయిదా వేసే ప్రసక్తి లేదని వెల్లడి
- ఈ ఎన్నికలను వాయిదా వేయించేందుకు వైసీపీ కుట్రలు పన్నుతోందని విమర్శ

రాష్ట్ర మంత్రులతో విద్యాశాఖ మంత్రి ఈరోజు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా, - మిగతా 2 లో

# దేశభక్తిలో మోదీ, అమిత్ షాలకు అసద్ తక్కువేమీ కాదు: సీఎం రేవంత్

మొదటిపేజీ తరువాయి – తాను తప్ప మరెవరూ రాలేదన్నారు.

**అసద్ చెప్పిన పనులకు వెంటనే అనుమతులు**

ఓల్డ్‌సిటీ అభివృద్ధి కోసం అసదుద్దీన్ ఏది సూచించినా వెంటనే పరిశీలించి మంజూరు చేయాలని జీహెచ్‌ఎంసీ కమిషనర్‌ను ఆదేశిస్తున్నట్లు రేవంత్ చెప్పారు. పాతబస్తీలో పేదలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. హైదరాబాద్‌లో లక్ష ఇళ్లు నిర్మించి ఇవ్వడమే తమ లక్ష్యమన్నారు. పెద్దలు ఆక్రమించిన భూములను స్వాధీనం చేసుకుని పేదలకు ఇళ్లు నిర్మిస్తామని తెలిపారు.

**హిందూ, ముస్లింలు కలిసి ఉండాలి**

ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్ ఇచ్చింది వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వమేనని రేవంత్‌రెడ్డి గుర్తుచేశారు. రాష్ట్రంలో హిందువులు, ముస్లింలు కలిసి మెలిసి ఉండాలని ఆకాంక్షించారు.

# జైశంకర్‌తో భేటీ.. భారత్‌కు జెలెన్‌స్కీ కృతజ్ఞతలు!

మొదటిపేజీ తరువాయి – ఉక్రెయిన్‌లో పర్యటిస్తున్న భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్.. అధ్యక్షుడు వొలోదిమిర్ జెలెన్‌స్కీతో భేటీ అయ్యారు. భారత్–ఉక్రెయిన్ ద్వైపాక్షిక సంబంధాల బలోపేతంతో పాటు రష్యా–ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు పలికే మార్గాలపై ఇరువురు నేతలు చర్చించారు. ఈ సందర్భంగా ఉక్రెయిన్ అధ్యక్షుడు భారత్‌కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. జైశంకర్‌తో భేటీ అనంతరం జెలెన్‌స్కీ 'ఎక్స్'లో స్పందించారు. "ఈ అన్యాయమైన యుద్ధానికి ముగింపు పలకాలన్న భారత ఆకాంక్షకు కృతజ్ఞతలు. యుద్ధం ఆపి శాంతిని పునరుద్ధరించాలన్నదే భారత స్పష్టమైన వైఖరి" అని పేర్కొన్నారు. నల్ల సముద్రం ప్రాంతంలో పరిస్థితులు, పౌర నౌకాయానానికి ఎదురవుతున్న ముప్పుపైనా చర్చించినట్లు జెలెన్‌స్కీ తెలిపారు. ఆహారం అవసరమైన ప్రాంతాలకు సరఫరాలు అడ్డుకోవడం ఏమాత్రం ఆమోదయోగ్యం కాదన్నారు. తమ నౌకాశ్రయాలు, ధాన్యం కారిడార్, సరఫరాలను అడ్డుకోవడం ప్రపంచ సంబంధాల్లో తీవ్ర అంతరాయాలకు కారణమవుతోందని ఆరోపించారు. జైశంకర్ కూడా జెలెన్‌స్కీతో భేటీ వివరాలను 'ఎక్స్'లో వెల్లడించారు. ఉక్రెయిన్ విదేశాంగ మంత్రి ఆండ్రి సిబిహాతో జరిగిన చర్చలను జెలెన్‌స్కీకి వివరించినట్లు చెప్పారు. ద్వైపాక్షిక సహకారాన్ని మరింత పెంచుకోవడంతో పాటు యుద్ధానికి ముగింపు పలికే మార్గాలపైనే ప్రధానంగా చర్చ జరిగినట్లు తెలిపారు. ఇదిలా ఉండగా.. ఉక్రెయిన్ విదేశాంగ మంత్రి సిబిహాతో జైశంకర్ ప్రత్యేకంగా భేటీ అయ్యారు. యుద్ధం ముగింపు, బ్లాక్ సీ భద్రత, నౌకాయాన స్వేచ్ఛ, ప్రపంచ ఆహార భద్రత అంశాలపై చర్చించారు. శాంతి ప్రక్రియలో భారత్ మరింత చురుకైన పాత్ర పోషించాలని ఉక్రెయిన్ కోరింది. భారత్–ఉక్రెయిన్ మధ్య వాణిజ్యం ప్రస్తుతం 2.6 బిలియన్ డాలర్లుగా ఉందని సిబిహా తెలిపారు. వాణిజ్యం, పెట్టుబడులు, పునర్నిర్మాణంలో భారత కంపెనీల భాగస్వామ్యాన్ని పెంచుకోవాలని ఉక్రెయిన్ భావిస్తోంది. ఇంధనం, మౌలిక వసతులు, రవాణా, వ్యవసాయం, ఔషధాలు, డిజిటలైజేషన్, ఇంజినీరింగ్ రంగాల్లో సహకారానికి అవకాశాలున్నాయని చెప్పారు. జైశంకర్ ఉక్రెయిన్ పర్యటన మరో విషయంలోనూ ప్రత్యేకంగా నిలిచింది. భారత విదేశాంగ మంత్రి ఉక్రెయిన్‌కు స్వతంత్ర ద్వైపాక్షిక పర్యటన చేయడం ఇదే తొలిసారి.

# 'వాళ్లు బాత్‌రూమ్‌కు వెళ్లినా మాకు తెలిసిపోతుంది'

మొదటిపేజీ తరువాయి – అమెరికా–ఇరాన్ మధ్య మరోసారి ఉద్రిక్తతలు పెరిగాయి. ఇరాన్‌పై తమ నిఘా ఎంత పకడ్బందీగా ఉందో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చెప్పారు. ఇరాన్‌లో ఏం జరుగుతుందో తమకు ఎప్పటికప్పుడు తెలుస్తోందన్నారు. అవసరమైతే ఎప్పుడైనా మరో దాడి చేసేందుకు అమెరికా సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ఓవల్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడిన ట్రంప్.. తాజా ఘర్షణ ఎక్కువ కాలం సాగదని అభిప్రాయపడ్డారు. ఇరాన్ కదలికలపై అమెరికాకు పూర్తి సమాచారం ఉందన్నారు. "వాళ్లు బాత్‌రూమ్‌కు వెళ్లినా మాకు తెలిసిపోతుంది" అంటూ అమెరికా నిఘా సామర్థ్యాన్ని వివరించారు. హార్మూజ్ జలసంధిపై తమకు బలమైన పట్టు ఉందని ట్రంప్ పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో ఇరాన్ ఏర్పాటు చేస్తున్న రాడార్, క్షిపణి వ్యవస్థలను అమెరికా గుర్తించిందన్నారు. సముద్రంలో మైన్స్ వేసేందుకు ఇరాన్ సిద్ధం చేస్తున్న రాకెట్‌ను దాడిలో ధ్వంసం చేశామని చెప్పారు. తాజా అమెరికా దాడుల్లో ఇరాన్‌లో కనీసం 18 మంది చనిపోయారు. మరో 108 మంది గాయపడ్డారు. హార్మూజ్ సమీపంలోని కుహెస్తాక్‌లో జరిగిన వివాహ వేడుకపై కూడా దాడి జరిగినట్లు టెహ్రాన్ తెలిపింది. అమెరికా దాడులకు ప్రతిగా ఇరాన్ కూడా ఎదురుదాడులకు దిగింది. కువైట్, జోర్డాన్, యూఏఈ, బహ్రెయిన్, ఇరాక్‌లోని కుర్దిస్థాన్ ప్రాంతాల్లో ఉన్న అమెరికా స్థావరాలను లక్ష్యంగా చేసుకుంది. కువైట్‌లో ఇరాన్ నుంచి వచ్చిన క్షిపణి, డ్రోన్ దాడిని అడ్డుకున్నట్లు అక్కడి సైన్యం తెలిపింది.

# అక్టోబర్ నెలలోనే స్థానిక ఎన్నికలు, కొత్త పింఛన్లు

మొదటిపేజీ తరువాయి – రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు కూటమి పార్టీల యంత్రాంగాన్ని సంపూర్ణంగా సన్నద్ధం చేయడం, కొత్త పింఛన్ల పంపిణీ ప్రక్రియతో పాటు శాఖాపరమైన పనితీరుపై ఈ భేటీలో సుదీర్ఘంగా చర్చించారు. రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ అక్టోబర్ నెల నుంచి దశలవారీగా కొత్త పింఛన్లు అందజేయాలని మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు. అందిన ప్రతి దరఖాస్తును ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ, పారదర్శకంగా అర్హులకు లబ్ధి చేకూర్చాలని మంత్రులకు సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికలను ఎట్టి పరిస్థితుల్లోనూ వాయిదా వేసే ప్రసక్తే లేదని, అక్టోబర్ నాటికే సమగ్ర ఎన్నికల ప్రక్రియ పూర్తవుతుందని లోకేశ్ తేల్చి చెప్పారు. కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న అంశాలను ప్రభుత్వం చట్టబద్ధంగా త్వరితగతిన పరిష్కరిస్తోందని తెలిపారు. మొదట పురపాలక (మున్సిపల్), ఆ తర్వాత ఎంపీటీసీ, జెడ్పీటీసీ, చివరగా పంచాయతీ ఎన్నికలు క్రమపద్ధతిలో జరుగుతాయని వెల్లడించారు. స్థానిక ఎన్నికలను వాయిదా వేయించి, కేంద్ర ఫైనాన్స్ కమిషన్ నిధులు నిలిచిపోయేలా చేసి రాష్ట్రానికి నష్టం చేకూర్చాలనే లక్ష్యంతో వైసీపీ ఆడుతున్న 'గొడ్డలి రాజకీయాల' కుయుక్తులు ఎంతమాత్రం సాగవని మండిపడ్డారు. అన్ని స్థానాల్లో కూటమి అభ్యర్థుల భారీ విజయమే లక్ష్యంగా నాయకులు పనిచేయాలని పిలుపునిచ్చారు. మరోవైపు విద్య, సంక్షేమ, వైద్య శాఖలను లక్ష్యంగా చేసుకుని ప్రత్యర్థులు పన్నుతున్న కుట్రలు, సోషల్ మీడియా ట్రోలింగ్‌ల పట్ల మంత్రులు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని లోకేశ్ హెచ్చరించారు. ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేలా ప్రవర్తించే, మాట వినని అధికారులపై కఠినంగా వ్యవహరిస్తూ ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అలాగే, సెప్టెంబర్ 9తో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడిపై అక్రమ కేసులు బనాయించి అన్యాయంగా నిర్బంధించి మూడేళ్లు పూర్తవుతున్న సందర్భంగా... ఆనాటి కక్షసాధింపు చర్యల నుంచి రాష్ట్రం సాధించిన ప్రగతిని ప్రజలకు వివరించేలా ప్రత్యేక కార్యక్రమానికి రూపకల్పన చేయాలని నిర్ణయించారు. ఎల్‌నినో ప్రభావంతో తలెత్తే నీటి కొరతను ముందస్తు పొదుపు చర్యలతో అధిగమించాలని మంత్రులకు సూచించారు.

# భవిష్యత్తులో ఇలాంటి తప్పులు పునరావృతం కాకూడదని ఆదేశం

మొదటిపేజీ తరువాయి – ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. సచివాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వానికి సంబంధించిన శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ ప్రకటనల్లో సంబంధిత శాఖ మంత్రుల ఫొటోలు లేకపోవడం తీవ్రమైన పొరపాటని, ఇది ఏమాత్రం సరికాదని స్పష్టం చేశారు. ముఖ్యంగా వెలిగొండ, పోలవరం ఎడమ కాలువ ప్రకటనల్లో జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఫొటోను ముద్రించకపోవడాన్ని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. భవిష్యత్తులో ఇలాంటి తప్పులు పునరావృతం కాకుండా కఠిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇదే సమయంలో, అత్యంత సంక్లిష్టమైన వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభోత్సవ పనులను సమర్థవంతంగా పూర్తి చేసిన జలవనరుల శాఖ, ఆర్థిక శాఖ అధికారుల సమన్వయాన్ని సీఎం అభినందించారు. మంత్రి నిమ్మల రామానాయుడు నిత్యం ప్రాజెక్టుల వద్దే ఉంటూ, ఎంతో నిరాడంబరతతో పనిచేస్తూ ఫలితాలు సాధిస్తున్నారని చంద్రబాబు కొనియాడారు. రాష్ట్ర ఆర్థిక వృద్ధిని వేగవంతం చేసేందుకు దుగరాజపట్నం వద్ద షిప్ బిల్డింగ్ యూనిట్ ఏర్పాటవుతోందని చెప్పారు. ఆంధ్ర పాప్‌కార్న్, అరకు కాఫీ ఉత్పత్తులను రాష్ట్రంలోని ప్రతి గ్రామానికి విస్తృతంగా తీసుకెళ్లాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలో తీవ్రరూపం దాలుస్తున్న ఎల్‌నినో పరిణామాలపై సీఎం చంద్రబాబు సమీక్షించారు. గడిచిన 30 ఏళ్లలో ఎప్పుడూ లేని విధంగా అత్యంత స్వల్ప వర్షపాతం నమోదైందని, ముఖ్యంగా అన్నమయ్య జిల్లాలో 76 శాతం, ప్రకాశం జిల్లాలో 70 శాతం మేర తీవ్ర వర్షపాత లోటు ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. తీవ్ర వర్షాభావ పరిస్థితులపై ఈరోజే కేంద్ర ప్రభుత్వానికి నివేదిక రూపంలో లేఖ రాయనున్నట్లు వెల్లడించారు. ఎల్‌నినో ప్రభావం వల్ల ఒక్క ఎకరా పంట కూడా ఎండిపోకూడదని, భూగర్భ జలాల ఆధారంగా అవసరమైతే అదనపు బోర్లు వేసేందుకు తక్షణ అనుమతులు ఇవ్వాలని అన్నారు.

# రామ మందిర ట్రస్టుకు కొత్త సీఈవో... స్పందించిన అసదుద్దీన్ ఒవైసీ

మొదటిపేజీ తరువాయి – అవకతవకలపై ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఇచ్చిన నివేదికను ఎందుకు బహిర్గతం చేయడం లేదని ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ కేంద్రాన్ని ప్రశ్నించారు. ప్రజల విశ్వాసాన్ని అపహాస్యం చేయడంతో వారు ఆగ్రహంగా ఉన్నారని ఆయన అన్నారు. గురువారం హైదరాబాద్‌లో ఒవైసీ మీడియాతో మాట్లాడారు. శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టుకు తొలి సీఈవోగా రిటైర్డ్ ఎయిర్ మార్షల్ జితేంద్ర మిశ్రాను నియమించడంపై ఒవైసీ స్పందించారు. "గతంలో చేసిన నియామకాలు ఎవరు చేశారు? ప్రభుత్వమే కదా? పార్లమెంటులో బిల్లు పెట్టి ట్రస్టును ఏర్పాటు చేశారు. ఆ తర్వాత కూడా కోట్లాది రూపాయల దొంగతనం జరిగింది. ఇప్పుడు ఎవరిని నియమించుకున్నా అది ప్రభుత్వ ఇష్టమే. కానీ, ఆ దొంగతనం ఎవరు చేశారో ప్రజలు తెలుసుకోవాలనుకుంటున్నారు" అని అన్నారు.

ఇప్పటికే ఎఫ్ఐఆర్ నమోదై, నివేదిక కూడా సిద్ధంగా ఉన్నప్పుడు దానిని ఎందుకు బయటపెట్టడం లేదని ఆయన నిలదీశారు. నమ్మకం పేరుతో ఓట్లు, అధికారం సంపాదించి కొందరు అందినకాడికి దోచుకున్నారని ఆరోపించారు.

**ఓటర్ల జాబితాపై సూచనలు**

తెలంగాణలో జరుగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (సర్) ప్రక్రియలోనూ అవకతవకలు జరుగుతున్నాయని ఒవైసీ అన్నారు. మ్యాపింగ్‌లో తేడాలు, ఒకే కుటుంబంలో ఆరుగురికి పైగా ఓటర్లు ఉన్న సందర్భాల్లో నోటీసులు జారీ చేస్తున్నారని తెలిపారు. ఇలాంటి నోటీసులు అందుకున్న వారు వెంటనే విచారణకు హాజరై ఆధార్ కార్డు, ఇతర పత్రాలను సమర్పించాలని సూచించారు. కొందరు ఓటర్లు బతికి ఉన్నా, తమ చిరునామాలోనే నివసిస్తున్నా, చనిపోయినట్లుగా లేదా వేరే ప్రాంతానికి మారినట్లుగా తప్పుగా నమోదు చేస్తున్నారని ఫిర్యాదులను ప్రస్తావించారు.

# మోదీని అడిగే దమ్ముందా?.. తెలంగాణ బీజేపీ నేతలకు పొన్నం సవాల్

మొదటిపేజీ తరువాయి – తెలంగాణలో బీజేపీ నేతలు తమ పార్టీలోని అంతర్గత విభేదాలను కప్పిపుచ్చుకునేందుకే కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. రాష్ట్ర ప్రయోజనాలపై నిజంగా చిత్తశుద్ధి ఉంటే హైదరాబాద్‌లో కూర్చొని రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించడం కాకుండా ఢిల్లీకి వెళ్లి ప్రధాని నరేంద్ర మోదీని నిలదీయాలని సవాల్ చేశారు. తెలంగాణకు కేంద్రం నుంచి రావాల్సిన నిధులు, పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులు, అనుమతులపై బీజేపీ నేతలు ఎందుకు మాట్లాడటం లేదని పొన్నం ప్రశ్నించారు. రాష్ట్రానికి రావాల్సిన నిధుల కోసం కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాల్సిన బాధ్యత తెలంగాణ బీజేపీ నేతలపై ఉందన్నారు. తెలంగాణ ప్రజల కోసం పోరాడే దమ్ము చూపించాలని సూచించారు. బీజేపీ పాలిత రాష్ట్రాలకు కేంద్రం నుంచి నిధులు, ప్రాజెక్టులు మంజూరవుతున్న తీరును తెలంగాణ విషయంలో ఎందుకు అమలు చేయడం లేదో ఆ పార్టీ నేతలు సమాధానం చెప్పాలని మంత్రి డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తేనే రాజకీయ ఉనికి కాపాడుకోవచ్చని భావించడం సరికాదన్నారు. ప్రతిపక్షంగా నిర్మాణాత్మకంగా వ్యవహరించి రాష్ట్ర హక్కుల కోసం కేంద్రాన్ని ప్రశ్నించాలని సూచించారు. గతంలో పదేళ్ల పాటు రాష్ట్రంలో అధికారంలో ఉన్న టీఆర్ఎస్ ప్రభుత్వం అనేక బకాయిలు పెట్టినప్పుడు బీజేపీ నేతలు ఎందుకు ప్రశ్నించలేదని పొన్నం నిలదీశారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పటికప్పుడు చెల్లింపులు చేస్తూ పాత బకాయిలను కూడా పరిష్కరించే దిశగా ముందుకు వెళ్తోందన్నారు. తెలంగాణకు సంబంధించిన అనేక హామీలు, నిధులు, ప్రాజెక్టులు ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయని మంత్రి ఆరోపించారు. రాష్ట్రానికి న్యాయంగా రావాల్సిన పన్నుల వాటా కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రాన్ని డిమాండ్ చేస్తోందన్నారు. తెలంగాణకు పెండింగ్‌లో ఉన్న మెట్రో రైల్, నవోదయ విద్యాలయాలు, కేంద్ర పాఠశాలలు, రీజినల్ రింగ్ రోడ్ తదితర ప్రాజెక్టులకు వెంటనే అనుమతులు, నిధులు మంజూరు చేయాలని కోరారు రాష్ట్ర ప్రయోజనాల కోసం తెలంగాణ బీజేపీ నేతలు ఢిల్లీకి వెళ్లి ప్రధాని మోదీని కలిసి నిధులు, ప్రాజెక్టులపై స్పష్టమైన హామీ తీసుకురావాలని పొన్నం ప్రభాకర్ సూచించారు.

# 36 వేల కి.మీ ఎత్తు నుంచి భారత్‌పై నిఘా

మొదటిపేజీ తరువాయి – దాదాపు ఎనిమిది నెలల విరామం తర్వాత ఇస్రో మరో కీలక ప్రయోగానికి సిద్ధమైంది. వరుసగా రెండు పీఎస్ఎల్‌వీ ప్రయోగాలు విఫలమైన నేపథ్యంలో.. ఈసారి జీఎస్ఎల్‌వీ-ఎఫ్17తో ప్రతిష్ఠాత్మక మిషన్‌ను చేపట్టనుంది. సెప్టెంబర్ 4న తెల్లవారుజామున 2.55 గంటలకు శ్రీహరికోటలోని సతీశ్ ధవన్ స్పేస్ సెంటర్ నుంచి రాకెట్ నింగిలోకి దూసుకెళ్లనుంది. ఈ మిషన్‌లో ఈఓఎస్-05 ఎర్త్ అబ్జర్వేషన్ శాటిలైట్‌ను అంతరిక్షంలోకి పంపనున్నారు. భూమికి దాదాపు 36 వేల కిలోమీటర్ల ఎత్తులో పనిచేసే ఈ ఉపగ్రహం.. భారత్‌కు ఆకాశం నుంచి నిరంతర నిఘా సామర్థ్యాన్ని అందించనుంది. దేశ భూభాగం, తీరప్రాంతాలు, వాతావరణ వ్యవస్థలు, విపత్తులకు గురయ్యే ప్రాంతాలను ఎప్పటికప్పుడు గమనించేందుకు ఇది ఉపయోగపడుతుంది. హై రిజల్యూషన్ కెమెరా ద్వారా సరిహద్దుల భద్రతకు కూడా తోడ్పడనుంది. ఈఓఎస్-05ను సబ్-జియోసింక్రోనస్ ట్రాన్స్‌ఫర్ ఆర్బిట్‌లోకి ప్రవేశపెట్టేలా మిషన్‌ను రూపొందించారు. జియోసింక్రోనస్ ఆర్బిట్ నుంచి పనిచేసే తొలి భారతీయ ఇమేజింగ్ శాటిలైట్‌గా ఈఓఎస్-05 ప్రత్యేకత సాధించనుంది. దీని ప్రయోగ బరువు సుమారు 2,367 కిలోలు. ఈ ప్రయోగానికి ఉపయోగిస్తున్న జీఎస్ఎల్‌వీ-ఎఫ్17 రాకెట్ 51.7 మీటర్ల ఎత్తు ఉంటుంది. లిఫ్టాఫ్ సమయంలో దాని బరువు 420.5 టన్నులు. మూడు దశలతో రూపొందిన ఈ రాకెట్‌లో 4 మీటర్ల వ్యాసం ఉన్న పేలోడ్ ఫెయిరింగ్ ఉంటుంది. మొదటి దశలో భారీ ఎస్-139 ఘన ఇంధన మోటార్‌తో పాటు నాలుగు ద్రవ ఇంధన బూస్టర్లు పనిచేస్తాయి. ఎస్-139లోనే 138 టన్నుల ఘన ఇంధనం ఉంటుంది. నాలుగు బూస్టర్లలో కలిపి సుమారు 170 టన్నుల యూహెచ్25, నైట్రోజన్ టెట్రాక్సైడ్ ఇంధనాలు ఉంటాయి. రెండో దశలో ద్రవ ఇంధన సాంకేతికతను ఉపయోగించారు. ఇందులో 42 టన్నుల యూహెచ్25, డైనైట్రోజన్ టెట్రాక్సైడ్ ఉంటాయి. చివరి దశలో భారతీయ క్రయోజెనిక్ అప్పర్ స్టేజ్ సీయూఎస్-5 కీలక పాత్ర పోషిస్తుంది. ఇందులో లిక్విడ్ హైడ్రోజన్, లిక్విడ్ ఆక్సిజన్‌తో కలిపి 15 టన్నుల క్రయోజెనిక్ ఇంధనం ఉంటుంది. ఉపగ్రహాన్ని నిర్దేశిత కక్ష్యలోకి ప్రవేశపెడుతుంది. ఆ తర్వాత భూమిపైకి నిరంతర నిఘా అందించే ఈ 'హాక్ ఐ' తన అసలు పని మొదలుపెట్టనుంది.

# 'ఏ దేశమూ ఇరాన్‌కు సహాయం చేయకూడదు'

మొదటిపేజీ తరువాయి – ఇరాన్‌తో భారత్ వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోబోతోందన్న వార్తలను అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో కొట్టిపారేశారు. అయితే, అమెరికా ఆంక్షలను తప్పించుకోవడానికి ఇరాన్‌కు ఏ దేశం సహకరించినా, ఆ దేశం కూడా తీవ్రమైన ఆంక్షలను ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన గట్టిగా హెచ్చరించారు. కిర్గిజ్‌స్థాన్‌లోని బిష్కెక్‌లో జరిగిన 26వ షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీఓ) శిఖరాగ్ర సదస్సులో భారత ప్రధాని నరేంద్ర మోదీ, ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్‌తో భేటీ అయిన నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు అంతర్జాతీయంగా ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

"భారత్, ఇరాన్ మధ్య వాణిజ్య ఒప్పందం ఉందని నేను అనుకోవడం లేదు" అని రూబియో ఓ ఇంటర్వ్యూలో స్పష్టం చేశారు. అయితే, ప్రపంచంలోని చాలా దేశాలు తమ విదేశాంగ విధానాలను స్వతంత్రంగా రూపొందించుకుంటాయని, ఇరాన్‌తో సంప్రదింపులు జరుపుతాయని ఆయన అంగీకరించారు. అవసరమైనప్పుడు ఇరాన్ ప్రభుత్వ ప్రతినిధులతో తాము కూడా చర్చలు జరిపినట్లు ఆయన గుర్తుచేశారు.

**ఆంక్షల విషయంలో వెనక్కి తగ్గేది లేదు**

అదే సమయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గతంలో చేసిన హెచ్చరికను రూబియో పునరుద్ఘాటించారు. "అమెరికా ఆంక్షలను తప్పించుకోవడానికి ఇరాన్‌కు ఏ దేశం సాయం చేయకూడదు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడానికి, అణ్వాయుధాన్ని నిర్మించడానికి అవసరమైన ఆదాయాన్ని సమకూర్చుకునే మార్గాలను ఇరాన్‌కు కల్పించకూడదు. ఒకవేళ ఏవైనా దేశాలు అలా చేస్తే, వాటిపై కూడా మేము ఆంక్షలు విధించాల్సి వస్తుంది" అని రూబియో హెచ్చరించారు.



**ఇరాన్‌కు అణ్వస్త్రం దక్కనివ్వం**

ట్రంప్ యంత్రాంగం ప్రధాన లక్ష్యం ఇరాన్‌ను అణ్వాయుధ శక్తిగా మారకుండా నిరోధించడమేనని రూబియో స్పష్టం చేశారు. "అధ్యక్షుడిగా ట్రంప్ ఉన్నంత కాలం ఇరాన్‌ను అణ్వస్త్ర దేశంగా మారేందుకు ఎప్పటికీ అనుమతించం" అని ఆయన అన్నారు. ఇరాన్‌పై ఒత్తిడి తెచ్చేందుకు ప్రాథమికంగా ఆర్థిక ఆంక్షలను ఉపయోగిస్తామని, అయితే అవసరమైతే సైనిక చర్యకు కూడా వెనుకాడబోమని ఆయన తెలిపారు. ఇరాన్ తన ఆర్థిక వనరులను దేశ ప్రజల సంక్షేమానికి కాకుండా ఉగ్రవాదం, అణ్వాయుధాల కోసమే ఖర్చు చేస్తోందని రూబియో ఆరోపించారు. గత ఆరు నెలలుగా పశ్చిమాసియాలో అమెరికా, ఇరాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఇటీవలి వారాల్లో ఇరు దేశాల మధ్య ఘర్షణలు పెరిగాయి. ఇరాన్ లక్ష్యాలపై రాత్రికి రాత్రే భారీ దాడులు చేశామని, అవసరమైతే మరోసారి దాడికి సిద్ధంగా ఉన్నామని అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. మరోవైపు, ఇరాన్ కూడా వెనక్కి తగ్గడం లేదు. తమ దేశం యుద్ధరంగంలో, దౌత్యపరంగా, ఆర్థిక దిగ్బంధనాన్ని ఎదుర్కోవడంలో కొత్త వ్యూహాన్ని అవలంబించిందని ఇరాన్ సుప్రీం నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ సెక్రటరీ మొహసెన్ రెజాయీ హెచ్చరించారు. తమ కొత్త వ్యూహం అమెరికా పునాదులను కదిలిస్తుందని ఆయన వ్యాఖ్యానించారు.

# సావర్కర్‌కు ముస్లింలంటే ద్వేషం లేదు

మొదటిపేజీ తరువాయి – పురోభివృద్ధికి తన రచనల్లో దిశానిర్దేశం చేశారని ఆయన మనవడు సాత్యకి సావర్కర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తన వ్యాఖ్యల ద్వారా సావర్కర్‌ను తీవ్ర ముస్లిం ద్వేషిగా చిత్రీకరించారని ఆయన ఆరోపించారు. రాహుల్ గాంధీపై సాత్యకి దాఖలు చేసిన పరువునష్టం దావాకు సంబంధించి ప్రత్యేక కోర్టులో విచారణ జరిగింది. ఈ సందర్భంగా సాత్యకిని అడ్వకేట్ మిలింద్ పవార్ క్రాస్ ఎగ్జామినేషన్ చేశారు. 2023లో లండన్‌లో రాహుల్ గాంధీ మాట్లాడుతూ, "సావర్కర్ తన ఐదారుగురు స్నేహితులతో కలిసి ఒక ముస్లిం యువకుడిపై దాడి చేసి ఆనందం పొందానని తన పుస్తకంలో రాసుకున్నారు" అని అన్నట్లు సాత్యకి గుర్తుచేశారు. ఈ వ్యాఖ్యల ద్వారా సావర్కర్‌ను ఒక మూకదాడికి పాల్పడే వ్యక్తిగా చూపారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. "ఈ మాటల వల్ల సావర్కర్‌ను తీవ్ర ముస్లిం వ్యతిరేకిగా చిత్రీకరించారు. కానీ ఆయనెప్పుడూ ముస్లింలను ద్వేషించలేదు. తన రచనల్లో వారి అభివృద్ధికి మార్గాలు సూచించారు" అని సాత్యకి కోర్టుకు వివరించారు. రాహుల్ గాంధీ పేర్కొన్నట్లుగా ముస్లిం యువకుడిపై దాడి జరిగిన ఘటన సావర్కర్ రాసిన ఏ పుస్తకంలోనూ లేదని ఫిర్యాదుదారు స్పష్టం చేశారు. ఈ కేసుకు సంబంధించి తదుపరి విచారణ కొనసాగుతోంది.

# విమానయాన సంస్థలకు జెలెన్‌స్కీ హెచ్చరిక.. ఉగ్రవాదులతో చర్చలు ఉండవన్న పుతిన్

మొదటిపేజీ తరువాయి – చేయడానికి సిద్ధమైనట్లు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ప్రకటించడం అంతర్జాతీయంగా కలకలం రేపుతోంది. ఏ క్షణంలోనైనా ఈ దాడులు ప్రారంభమయ్యే అవకాశం ఉన్నందున రష్యా గగనతలం పౌర విమానయానానికి ఎంతమాత్రం సురక్షితం కాదని, మాస్కోలోని విమానాశ్రయాలు కూడా తమ లక్ష్యాలలో భాగమేనని ఆయన స్పష్టం చేశారు. పౌర విమానాలు తమ టార్గెట్ కాదనే ఉద్దేశంతోనే ముందస్తుగా ఈ బహిరంగ హెచ్చరిక జారీ చేశామని, అంతర్జాతీయ విమానయాన సంస్థలు, విదేశీ ప్రభుత్వాలు ఈ పరిస్థితిని తీవ్రంగా పరిగణించి ఆ ప్రాంతంలో ప్రయాణాలను తక్షణమే నిలిపివేయాలని విజ్ఞప్తి చేశారు. రష్యా స్వయంగా ప్రారంభించిన యుద్ధం వల్లే నేడు ఆ దేశానికి ఈ దుస్థితి ఎదురైందని ఆయన వ్యాఖ్యానించారు. జెలెన్‌స్కీ చేసిన ఈ బహిరంగ హెచ్చరికలపై రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఉక్రెయిన్ వైఖరి ఉగ్రవాదుల తీరును తలపిస్తోందని ఆరోపించారు. అంతర్జాతీయంగా తమపై ఎంత ఒత్తిడి వచ్చినా, ఉగ్రవాద తరహా చర్యలకు పాల్పడుతున్నవారితో ఎలాంటి చర్చలు జరిపే ప్రసక్తే లేదని పుతిన్ తెగేసి చెప్పారు. ఈ పరిణామాల మధ్యనే మంగళవారం రాత్రి ఉక్రెయిన్ రాజధాని కీవ్‌పై రష్యా జరిపిన విధ్వంసకర దాడుల్లో 12 మంది పౌరులు ప్రాణాలు కోల్పోగా, పలువురు తీవ్రంగా గాయపడ్డారు. మరోవైపు, రష్యా సైన్యంలో చేరిన 51 మంది భారతీయులు ఈ యుద్ధంలో మృతి చెందినట్లు వెలువడిన వార్తలు మరింత ఆందోళన కలిగిస్తున్నాయి.

# 'ఆ ఘనత వైఎస్సార్‌దే'.

దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఒక ఆసక్తికరమైన రాజకీయ అస్త్రాన్ని ప్రయోగించింది. ప్రస్తుతం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా ఉన్న పవన్ కల్యాణ్, గతంలో వైఎస్సార్ పాలనపై చేసిన ప్రశంసల వీడియోను కాంగ్రెస్ పార్టీ తన అధికారిక సోషల్ మీడియా ఖాతాలో పోస్ట్ చేసింది. వైఎస్సార్ చేసిన అభివృద్ధి పనుల ప్రభావం ఎంత బలంగా ఉందో చెప్పడానికి, రాజకీయ ప్రత్యర్థి అయిన పవన్ కల్యాణ్ మాటలనే ఉదాహరణగా చూపడం ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

**కాంగ్రెస్ ట్వీట్‌లో ఏముంది?**

"రాజకీయాలు ఎలా ఉన్నా.. వైఎస్సార్ చేసిన పని ఎంత బలంగా ఉందో, ఈ మాటలే చెబుతున్నాయి" అనే వ్యాఖ్యతో కాంగ్రెస్ పార్టీ ఈ వీడియోను షేర్ చేసింది. ఈ వీడియోలో పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. "2005 నుంచి నక్కపల్లి సెజ్‌ను వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారే ప్రారంభించారు. ఇది జనసేన కానీ, మిగిలిన పార్టీలు కానీ చేసింది కాదు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారే ఈ సెజ్‌ను ప్రతిపాదించి తీసుకొచ్చారు" అని స్పష్టంగా పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామిక అభివృద్ధి కోసం వైఎస్సార్ 'ప్రత్యేక ఆర్థిక మండళ్ల'ను (సెజ్‌లు) ఏర్పాటు చేసిన తీరును స్వయంగా పవన్ కల్యాణే అంగీకరించారని కాంగ్రెస్ పార్టీ ఈ ట్వీట్ ద్వారా చెప్పకనే చెప్పింది. వైఎస్సార్ దార్శనికతకు ప్రత్యర్థుల ప్రశంసలే నిదర్శనమని ఆ పార్టీ నాయకులు అభిప్రాయపడుతున్నారు.

**ఆ వీడియో ఎప్పటిది?**



కాంగ్రెస్ ఇప్పుడు పంచుకున్న ఈ వీడియో క్లిప్ గతేడాది అక్టోబర్ నెల నాటిది. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కాకినాడ జిల్లాలో పర్యటించినప్పుడు, ఉప్పాడలో మత్స్యకారుల కోసం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడారు. ఆ సభలో స్థానిక సమస్యలను ప్రస్తావిస్తూ, మత్స్యకారుల ఆందోళనలపై స్పందించారు. పరిశ్రమల నుంచి వెలువడే వ్యర్థాల వల్ల మత్స్య సంపద దెబ్బతింటోందని, దానిపై సరైన ప్రణాళికలు రూపొందిస్తామని హామీ ఇచ్చారు. ఈ క్రమంలోనే ఆ ప్రాంతంలోని పారిశ్రామిక అభివృద్ధి చరిత్రను వివరిస్తూ, నక్కపల్లి సెజ్‌ను వైఎస్ రాజశేఖర రెడ్డి హయాంలోనే ప్రారంభించారనే వాస్తవాన్ని పవన్ కల్యాణ్ గుర్తు చేశారు. మొత్తం మీద వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ.. రాజకీయ ప్రత్యర్థి అయిన పవన్ కల్యాణ్ పాత వ్యాఖ్యలనే తమకు అనుకూలంగా మార్చుకుని సోషల్ మీడియాలో ప్రచారానికి ఉపయోగించుకోవడం విశేషం. ఈ వ్యూహం ద్వారా వైఎస్సార్ వారసత్వాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లే ప్రయత్నం చేస్తోంది. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతూ రాజకీయ చర్చకు దారితీసింది.

# భక్తిశ్రద్ధలతో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



**పోరు తెలంగాణ ప్రతినిధి (భూమేశ్వర్) :** బాల్కొండ మండలంలోని కిసాన్ నగర్ గ్రామంలోని రాధ మురళి బీడీ ఫ్యాక్టరీలో శ్రీకృష్ణ జన్మాష్టమిని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలు,విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించి,అర్చకులు గణేష్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణుడికి ప్రత్యేక అభిషేకాలు,పూజలు, అర్చనలు నిర్వహించారు. కార్మికులు పాల్గొని భజనలు,కీర్తనలు నిర్వహించారు.అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. శ్రీకృష్ణుడి జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఈ వేడుకలు భక్తులను ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ ముస్కు సురేందర్ రెడ్డి,రచ్చిత్ రెడ్డి,మేనేజర్ వైద్యా సాగర్,అకౌంటెంట్ తాళ్ళ మోహన్, సేల్స్ మేనేజర్ రేగొండ భూమేశ్వర్, చాటన్ సిబ్బంది అల్గోట్ నారాయణ, బ్రహ్మదండి భూమేశ్వర్, బట్టు నర్సయ్య, ఈరవత్రి సుజాత, ప్యాకింగ్ సిబ్బంది పిల్లి శంకర్, పిల్లి దయానంద్, గుండుగా రవీందర్, ప్రవీణ్, గంగారాం, లావణ్య, లలిత తదితరులు పాల్గొన్నారు.

# వేలాల మల్లన్న స్వామి ఆలయంలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**పోరు తెలంగాణ, మంచిర్యాల, సెప్టెంబర్ 4 :** జైపూర్ మండలం వేలాల శ్రీమల్లన్న స్వామి దేవాలయంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయాన్ని అందంగా అలంకరించారు. ఆలయ ప్రాంగణంలో ఏకాహం నిర్వహించారు. 24 గంటలపాటు జరిగే కార్యక్రమంలో భక్తుల భజనలతో ఆధ్యాత్మిక శోభనెలకొంది.



# కొండా లక్ష్మన్ బాపూజీ మణిరత్న అవార్డుకు ఎంపికైన భీష్మ చారి




**పోరు తెలంగాణ ఓదెల ప్రతినిధి రవీంద్ర చారి :** పెద్దపెల్లి జిల్లా సెప్టెంబర్ 4 ఓదెల మండల కేంద్రానికి చెందిన మేరుగు భీష్మ చారి సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేత్ర అవయవ శరీర దారులపై విశేష కృషి చేసినందుకు నేతన్న టీవీ ప్రథమ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని అందిస్తున్న పురస్కారం 2026-27 సందర్భంగా భీష్మ చారి కి కొండా లక్ష్మణ్ బాపూజీ మణిరత్న అవార్డుకు ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. వార్షికోత్సవం సందర్భంగా సెప్టెంబర్ 6 ఆదివారం హనుమకొండలో జరిగే కార్యక్రమంలో అవార్డు ను అందజేయనున్నట్టు భీష్మ చారి ఒక ప్రకటనలు తెలిపారు అవార్డు రావడం పట్ల . స్థానిక సర్పంచ్ కనికిరెడ్డి సతీష్ మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ శుభాకాంక్షలు తెలియజేశారు ఫౌండేషన్ ప్రతినిధులు క్యాతం మల్లేశం, మేర్గు సారంగం.డాక్టర్ ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు, బాలసాని,సంతోష్, అల్లం సతీష్ , ,నవీన్, అభినందనలు తెలిపారు.

# ఢిల్లీ వరల్డ్ పాఠశాలలో ఘనంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు



**పోరు తెలంగాణ ప్రతినిధి (భూమేశ్వర్) :** బాల్కొండ మండల కేంద్రంలోని ఢిల్లీ వరల్డ్ పాఠశాలలో శుక్రవారం ప్రిన్సిపాల్ జె.శ్రీ ప్రియ ఆధ్వర్యంలో విద్యార్థులు శ్రీ కృష్ణ జన్మాష్టమి నేత్రపర్వంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యుత్ దీపాలతో అలంకరించి ప్రత్యేక పూజలు,అభిషేకాలు చేశారు.విద్యార్థుల చిన్ని కృష్ణయ్య గోపికల వేషధారణలు ఆకట్టుకున్నాయి.కృష్ణయ్య పూజలు జరిపారు.ఉట్టి కార్యక్రమం నిర్వహించారు.పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ శ్రీకృష్ణ జన్మాష్టమి విశిష్టతను విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ కిరణ్, చైర్మన్ హారిక, కో ఆర్డినేటర్ ప్రశాంత్, అడ్మిషన్ ఇంచార్జ్ అరుణ,ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# నార్నూర్‌లో బీఆర్ఎస్ వంట వార్పు కార్యక్రమం

## కాంగ్రెస్ పాలనపై ఆగ్రహం.....



**పోరు తెలంగాణ సెప్టెంబర్ 04: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** ఆసిఫాబాద్ నియోజకవర్గం నార్నూర్ మండల కేంద్రం గాంధీ చౌక్ వద్ద బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలతో కలిసి వంట వార్పు కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనలో ఇచ్చిన హామీలు అమలు కాలేదని ఆరోపిస్తూ, రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు సెప్టెంబర్ 1 నుంచి 8వ తేదీ వరకు చేపట్టిన నిరసన కార్యక్రమాల్లో భాగంగా ఈ వంట వార్పు నిర్వహించారు. మహిళలకు నెలకు రూ.2,500 ఇస్తామని హామీ ఇచ్చి అమలు చేయలేదని, పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి పథకాల్లోనూ ప్రభుత్వం మోసం చేసిందని పీఏసీఎస్ చైర్మన్ ఆడే సురేష్ ఆరోపించారు. ప్రజల పక్షాన బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రటరీ సయ్యద్ కాశీం, మాజీ సర్పంచ్ ఉర్వత రూపదేవ్, కనక ప్రభాకర్, టౌన్ ప్రెసిడెంట్ ఫిరోజ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# వాంకిడిలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు

**పోరు తెలంగాణ సెప్టెంబర్ 04: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కొమురం ఆసిఫాబాద్ నియోజకవర్గం వాంకిడి మండలంలో శ్రీకృష్ణాష్టమి పర్వదినం సందర్భంగా పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అజ్మీరా శ్యామ్ నాయక్ పాల్గొని శ్రీకృష్ణుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం మండల అధ్యక్షుడు బంగాజీ, వాంకిడి మండల ఉపసర్పంచ్ దీపక్ ముండే, మాజీ సింగిల్ విండో చైర్మన్ దాదాజీ, టౌన్ ప్రెసిడెంట్ కాలేష్, సీనియర్ నాయకులు విజయ్, వెంకట్ రెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా వెయ్యి రోజుల సంబరాల పండుగ

## కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు..

## కాంగ్రెస్ పాలనలో పేదలకు భరోసా..

## మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వట్టెల మల్లేష్ యాదవ్..

**మహేశ్వరం, సెప్టెంబర్ 4, పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి:** కాంగ్రెస్ పాలనలో పేదలకు భరోసాను కల్పించడం జరుగుతుందని మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వడ్డెర మల్లేష్ యాదవ్ తెలిపారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన విజయాలపై పార్టీ నేతలు కేక్ కట్ చేసి సంబరాలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా వట్టెల మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ.. వెయ్యి రోజుల ప్రజా పాలనలో అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తున్న రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలనలో పేదలకు భరోసాను కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలను దశలవారీగా చేపట్టడం జరుగుతుందని అన్నారు. ప్రజా ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. ఐదు రోజుల పాటు నిర్వహించే కార్యక్రమాలను అన్ని గ్రామాలలో విజయవంతంగా నిర్వహించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చాకలి యాదయ్య, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు కాకి ఈశ్వర్ ముదిరాజ్, శివగంగ దేవాలయం చైర్మన్ అల్లె కుమార్, మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు, ఉప్పుగడ్డ తండా సర్పంచ్ నేనావత్ రాజు నాయక్, సర్పంచ్ రాజు గొల్లూరి, మాజీ సర్పంచ్ కంది అరుణ రమేష్, నాయకులు, బురమోని నరసింహా యాదవ్, ఇంద్రకంటి నరసింహ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# వివక్షత లేని సమాజం కోసం అన్ని సామాజిక విభాగాల ను ఉద్యమ శక్తులు గా మలుద్దాం

## పద్మశ్రీ మందకృష్ణ మాదిగ సారధ్యంలో త్వరితగతిన అన్ని విభాగాల సంస్థాగత నిర్మాణం పూర్తి చేద్దాం.

## పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఈనెల 10 న ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుల తో ములుగు జిల్లా మేడారం లో జాతీయ సదస్సు.

## ఎమ్మార్పీఎస్ కామారెడ్డి జిల్లా ఇంఛార్జి మంథని సామ్యేల్ మాదిగ....

**కామారెడ్డి జిల్లా ప్రతి నిధి:సెప్టెంబర్ 04(పోరు తెలంగాణ న్యూస్:) :** సమాజం లో ఎలాంటి వివక్షత లేకుండా అన్ని సామాజిక వర్గాల సమస్యల పరిష్కారానికై వ్యక్తులను శక్తులు గా మార్చాల్సిన సమయం ఆసన్నమైందని, సామాజిక ఉద్యమ బాధ్యత ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ పైనే ఉందని గుర్తు చేస్తున్నాం.. అందుకు అనుగుణంగా జరుగుతున్న ఎమ్మార్పీఎస్, మరియు అనుబంధ విభాగాల పునః నిర్మాణం లో భాగంగా ఈరోజు కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి కామారెడ్డి జిల్లా ఇంఛార్జి మంథని సామ్యేల్ మాదిగ ముఖ్య అతిథిగా హాజరు కాగా కామారెడ్డి పట్టణ అధ్యక్షులు మర్రిపల్లి అరుణ్ మాదిగ ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమానికి సీనియర్ నాయకులు కంతి పద్మారావు మాదిగ,కొత్తోల్ల యాదగిరి మాదిగ ,బట్ట వెంకట్రాములు మాదిగ పెద్దబూరి గంగారాం మాదిగ,కౌడి భూపతి మాదిగ, నాగిరెడ్డి పేట్ సాయిలు యువ నాయకులు గుడ్ల లక్మణ్ మాదిగ, చిన్న సాయిలు మాదిగ,లెగ్గెల రాజు మహిళా విభాగం నాయకురాలు సట్టిగారి లక్ష్మి మాదిగ తదితరులు పాల్గొన్నారు.



# టీజీఈ జేఏసీ రాష్ట్ర కమిటీపిలుపు మేరకు చలో హైదరాబాద్ ను విజయవంతం చేయండి



**పోరు తెలంగాణ, మంచిర్యాల, సెప్టెంబర్ 4 :** తెలంగాణ ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక, పెన్షనర్ల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్ సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాస్, రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు తేదీ 10.09.2026 గురువారం రోజున చలో హైదరాబాద్ కార్యక్రమం ను విజయవంతం చేయడానికి టీజీఈ జేఏసీ మంచిర్యాల జిల్లా చైర్మన్ గడియారం శ్రీహరి, సెక్రటరీ జనరల్ వనజా రెడ్డి ఆధ్వర్యం లో టీఎన్జీవో భవన్ మంచిర్యాలలో ముందస్తు సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగినది. టీజీఈ జేఏసీ మంచిర్యాల జిల్లా చైర్మన్ గడియారం శ్రీహరి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షన్ల సమస్యల పరిష్కారం కొరకు రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు సెప్టెంబర్ 10వ తేదీన తలపెట్టిన ఛలో హైదరాబాద్ కార్యక్రమం ను విజయవంతం చేయడానికి మంచిర్యాల జిల్లా నుంచి 5 వేల ఉద్యోగులు తక్కువ కాకుండా జిల్లా ఛలో హైదరాబాద్ కార్యక్రమంలో పాల్గొని ఉద్యోగ ఉపాధ్యాయుల కార్మికుల పెన్షన్ సమస్యలను పరిష్కారం కొరకు మంచిర్యాల నుంచి పెద్ద ఎత్తున హాజరుకావాలని తెలపడం జరిగినది తదుపరి చలో హైదరాబాద్ వాల్ పోస్టర్ ను విడుదల చేయడం జరిగినది. ఈ సనాహకు సమావేశంలో కో-చైర్మన్లు పొన్న మల్లయ్య, శ్రీపతి బాపురావు డిప్యూటీ సెక్రటరీ జనరల్ బొడ్డు శ్రావణ్ కుమార్, అత్తే సుధాకర్ వైస్ చైర్మన్ సూరినేని గంగాధర్, నాగుల గోపాల్ సెక్రటరీలు నడిమెట్ల సత్యనారాయణ, తంగళ్ళపల్లి తిరుపతి, ఎస్.ప్రభు మరియు టీజీవో,టీఎన్జీఓ, నాయకులు, వివిధ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల మరియు కార్మిక సంఘాల ప్రతినిధులు నాయకులు మరియు జిల్లా లోని అన్ని శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాల సందర్భంగా దోమకొండ పోలీస్ స్టేషన్ లో శాంతి కమిటీ సమావేశం

**దోమకొండ, సెప్టెంబర్ 4. (పోరు తెలంగాణ న్యూస్:) :** గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా, సురక్షితంగా, సోదరభావంతో జరగాలనే ఉద్దేశంతో దోమకొండ పోలీస్ స్టేషన్‌లో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి దోమకొండ ఎస్ఐ ప్రభాకర్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి బిక్కనూర్ సీఐ నరేష్ కామారెడ్డి డీఎస్పీ మధుసూదన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఏఎస్ఐ శ్రీనివాస్ సార్తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. దోమకొండ మండలంలోని వివిధ గ్రామాల గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజలు సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ, గణేష్ ఉత్సవం భక్తితో జరుపుకోవాలి.. నిమజ్జనం ప్రతి ఒక్కరి భద్రతతో జరగాలి అని సూచించారు. ఊరేగింపు, నిమజ్జనం సమయంలో విద్యుత్ ప్రమాదాలు, నీటిలో మునిగిపోవడం, ట్రాఫిక్ సమస్యలు వంటి ఘటనలు జరగకుండా నిర్వాహకులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. "పండుగ మన ఆనందం కోసం.. ఒక్క చిన్న నిర్లక్ష్యం ఆ ఆనందాన్ని విషాదంగా మార్చకూడదు" అని అధికారులు సూచించారు. పోలీస్ శాఖ, ఉత్సవ కమిటీలు, గ్రామ పెద్దలు, ప్రజలు సమన్వయంతో పనిచేసి ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించాలని కోరారు. అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దల సూచనలు, అభిప్రాయాలను అధికారులు స్వీకరించారు. "భక్తి భద్రత సోదరభావం" అనే స్ఫూర్తితో గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించి దోమకొండ మండలానికి ఆదర్శంగా నిలిచేలా అందరం కలిసి పనిచేద్దామని సమావేశంలో నిర్ణయించారు.





# మాణిక్‌గూడలో కుడి కాలువ మరమ్మతుల్లో నిధుల దుర్వినియోగం ఆరోపణలు

**పోరు తెలంగాణ సెప్టెంబర్ 04: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రానికి సమీపంలోని మాణిక్‌గూడ గ్రామంలో కుడి కాలువ మరమ్మతుల పేరుతో లక్షల రూపాయల ప్రజాధనం దుర్వినియోగమైందని సీపీఎం పార్టీ నాయకులు ఆరోపించారు. గ్రామంలో జరిగిన మరమ్మతు పనులను సీపీఎం నాయకులు పరిశీలించారు. అతి తక్కువ వర్షానికే కాలువ మట్టి, సీసీ రోడ్డు కొట్టుకుపోయాయని, ఇంజనీరింగ్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని వారు ఆరోపించారు. దీనివల్ల చిన్నారులు రాకపోకలు సాగించేందుకు ఇబ్బందికర పరిస్థితులు నెలకొన్నాయని తెలిపారు. జరిగిన పనులపై పూర్తిస్థాయి విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, గ్రామాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి కాలువ మరమ్మతులకు శాశ్వత పరిష్కారం చూపాలని సీపీఎం పార్టీ డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దుర్గం దినకర్, కోట శ్రీనివాస్‌తో పాటు జిల్లా కమిటీ సభ్యులు గుడిసెల కార్తీక్, రాజేందర్, అశోక్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.



# సౌత్ జోన్ షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో రోడా గ్రేస్ ప్రతిభ

## జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా షూటర్



**కొత్తగూడెం ఆర్సీ/పాల్వంచ, సెప్టెంబర్ 04(పోరు తెలంగాణ ప్రతినిధి,జివిరత్నం):** కేరళలో నిర్వహించిన 17వ సౌత్ జోన్ రైఫిల్ అండ్ పిస్టల్ షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన రైఫిల్ షూటర్ పి. రోడా గ్రేస్ అద్భుత ప్రతిభ కనబరిచారు. 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ బాలికల విభాగంలో అత్యుత్తమ ప్రదర్శనతో జాతీయ స్థాయి షూటింగ్ పోటీలకు అర్హత సాధించారు. 2026 డిసెంబర్‌లో ఢిల్లీలో జరగనున్న జాతీయ స్థాయి పోటీల్లో ఆమె పాల్గొననున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లిలోని శ్రీ రామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో 2025 జనవరిలో జిల్లా ఇండోర్ రైఫిల్ షూటింగ్ రేంజ్‌ను ప్రారంభించారు. జిల్లా యువజన, క్రీడల అధికారి పరంధామ రెడ్డి పర్యవేక్షణలో ఈ రేంజ్‌లో క్రీడాకారులకు నిరంతరం శిక్షణ అందిస్తున్నారు. గత రెండేళ్లుగా ఈ షూటింగ్ రేంజ్ నుంచి పలువురు క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరుస్తున్నారు. గత ఏడాది ఆరుగురు రైఫిల్ షూటర్లు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్ర స్థాయి పోటీల్లో పతకాలు సాధించి, మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని జిల్లా ఖ్యాతిని చాటారు. ప్రస్తుతం 17వ సౌత్ జోన్ ఛాంపియన్‌షిప్‌లో ముగ్గురు బాలికా రైఫిల్ షూటర్లు జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించడం జిల్లా షూటింగ్ క్రీడా రంగానికి గర్వకారణమని క్రీడా వర్గాలు పేర్కొన్నాయి. జిల్లా పేరును జాతీయ స్థాయికి తీసుకెళ్తున్న క్రీడాకారులను, వారికి నిరంతరం శిక్షణ అందిస్తున్న కోచ్ ఎం.డి. అబ్దుల్ నబీని, అలాగే తమ పిల్లలను ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులను జిల్లా యువజన, క్రీడల అధికారి పరంధామ రెడ్డి అభినందించారు. భవిష్యత్తులో మరింత మంది క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా జిల్లా షూటింగ్ రేంజ్‌లో శిక్షణ కార్యక్రమాలను మరింత పటిష్టం చేస్తామని ఆయన తెలిపారు.



# సిర్పూర్ కాగజ్‌నగర్‌లో 42,867 ఎకరాల రైతు భూములపై హరీశ్ రావు ఆగ్రహం



**పోరు తెలంగాణ సెప్టెంబర్ 04: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** సిర్పూర్ టి నియోజకవర్గం కౌటాలలో కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనపై బీఆర్ఎస్ పార్టీ నిరసన కార్యక్రమం నిర్వహించింది. నియోజకవర్గంలో 42,867 ఎకరాల రైతు భూములు 22ఏ నిషేధిత జాబితాలో ఉన్నాయని, వీటిని వెంటనే తొలగించాలని మాజీ మంత్రి హరీశ్ రావు డిమాండ్ చేశారు. కౌటాలలో 6,350, చింతల మానేపల్లిలో 8,878, బెజ్జూరులో 8,325, కాగజ్‌నగర్‌లో 6,690, సిర్పూర్ టీలో 4,406, పెంచికల్‌పేటలో 2,950, దహేగాంలో 5,268 ఎకరాలు నిషేధిత జాబితాలో ఉన్నట్టు వివరించారు. భూములు 22ఏ లో ఉన్న కారణంగా రైతులకు బ్యాంకు రుణాలు, ఎరువులు, రైతుబంధు, బీమా అందడం లేదని, భూముల అమ్మకం, రిజిస్ట్రేషన్లు కూడా నిలిచిపోయాయని ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా 14.50 లక్షల ఎకరాలు నిషేధిత జాబితాలో ఉన్నాయని, రైతులను కబ్జాదారులుగా అవమానించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్షమాపణలు చెప్పాలని కోరారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై అసెంబ్లీలో ఈ అంశాన్ని లేవనెత్తుతామని, సెప్టెంబర్ 7 నుంచి ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాల్లోగా భూములను తొలగించకపోతే ఆసిఫాబాద్ కలెక్టరేట్ ఎదుట నిరసన చేపడతామని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి, దళితబంధు వంటి పథకాలు నిలిచిపోయాయని, పాత బకాయిలు చెల్లించాలని కూడా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌తో పాటు స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.

# టైనీటాట్స్ హై స్కూల్‌లో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

### చిన్నికృష్ణులు, గోపికల వేషధారణలతో అలరించిన చిన్నారులు

### ఉట్టి కొట్టే కార్యక్రమం, సాంస్కృతిక నృత్యాలు విశేష ఆకర్షణ

### శ్రీకృష్ణుడి ధర్మ సందేశం ప్రతి ఒక్కరికీ ఆదర్శం -- కరెస్పాండెంట్ శెట్టి భాస్కర్





**పోరు తెలంగాణ,ఖమ్మం జిల్లా బ్యూరో కందరబోయిన నాగకృష్ణ, సెప్టెంబర్ 4 :** ఖమ్మం నగరంలోని టైనీ టాట్స్ హై స్కూల్‌లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను శుక్రవారం అత్యంత వైభవంగా, ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం ఆధ్యాత్మిక, సాంస్కృతిక శోభతో కళకళలాడింది. శ్రీకృష్ణుడి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థిని, విద్యార్థులు వివిధ వేషధారణలతో సందడి చేశారు. చిన్నారులు శ్రీకృష్ణుడు, రాధ, గోపికల వేషధారణల్లో ఎంతో ఆకర్షణీయంగా కనిపించి అందరి ప్రశంసలు అందుకున్నారు. చిన్నికృష్ణులుగా ముస్తాబైన విద్యార్థులు చేతిలో వేణువు, నెమలి పింఛంతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. గోపికల వేషధారణలో చిన్నారులు సంప్రదాయ వస్త్రాలతో సందర్శకులను అలరించారు. వేడుకల్లో భాగంగా నిర్వహించిన ఉట్టి కొట్టే కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఉట్టిని కొట్టేందుకు విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొనగా, తోటి విద్యార్థులు, తల్లిదండ్రులు కేరింతలు కొడుతూ వారిని ప్రోత్సహించారు. అనంతరం చిన్నారులు ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, భక్తి నృత్యాలు ఆద్యంతం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ శెట్టి భాస్కర్ మాట్లాడుతూ, శ్రీకృష్ణుడు ప్రపంచానికి అందించిన ధర్మ సందేశం మానవాళి మొత్తానికి ఆదర్శప్రాయమని అన్నారు. భగవద్గీత ద్వారా శ్రీకృష్ణుడు అందించిన సందేశాలు నేటి సమాజానికి కూడా ఎంతో అవసరమని పేర్కొన్నారు. మంచి మార్గంలో నడుస్తూ ధర్మాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. చిన్నారులకు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, పండుగల విశిష్టతను తెలియజేయాలనే ఉద్దేశంతో ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని చెప్పారు. పాఠ్యాంశాలతో పాటు విద్యార్థుల్లో సాంస్కృతిక విలువలు, నైతికత, సామాజిక బాధ్యత పెంపొందించడం కూడా విద్యాసంస్థల ప్రధాన కర్తవ్యమని పేర్కొన్నారు. ఈ వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు తమ ప్రతిభతో అందరినీ ఆకట్టుకోగా, తల్లిదండ్రులు కూడా చిన్నారుల ప్రదర్శనలను ఆసక్తిగా వీక్షించారు. కార్యక్రమం మొత్తం ఆనందోత్సాహాల మధ్య కొనసాగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులు సవిత, సంధ్య, ఆలేఖ్య, మంజుల, నాగమణి, మౌనిక, సత్యవతి, ఝాన్సీ, జ్యోతి, నాజియా తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సంచార జాతులకు ప్రభుత్వమే ఆత్మగౌరవ భవనాలు నిర్మించి ఇవ్వాలి

### ప్రతి కులానికి ప్రత్యేక భవనం ఏర్పాటు చేయాలి: సంచార జాతుల నాయకుల డిమాండ్



**పోరు తెలంగాణ,ఖమ్మం జిల్లా బ్యూరో నాగకృష్ణ, సెప్టెంబర్ 04 :** విముక్తి జాతుల దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ, ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో ఖమ్మం IDOC కాంప్లెక్స్‌లో నిర్వహించిన కార్యక్రమంలో సంచార జాతుల నాయకులు పాల్గొని ప్రభుత్వానికి పలు డిమాండ్లు చేశారు. ఈ కార్యక్రమానికి సంచార జాతుల ఖమ్మం జిల్లా అధ్యక్షులు వల్లెపు సోమరాజు గారు అధ్యక్షత వహించారు. డా. కె.వి. కృష్ణారావు గారు, దెరంగుల బ్రహ్మం గారు ప్రధాన వక్తలుగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వల్లెపు సోమరాజు గారు మాట్లాడుతూ సంచార జాతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని అన్నారు. సంచార జాతులకు చెందిన ప్రతి కులానికి ప్రభుత్వమే స్థలం కేటాయించి, ఆత్మగౌరవ భవనాలను నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. డా. కె.వి. కృష్ణారావు గారు మాట్లాడుతూ సంచార జాతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించాలని అన్నారు. ఆత్మగౌరవ భవనాలు కేవలం సమావేశాల కోసం మాత్రమే కాకుండా ఆయా కులాల సంస్కృతి, సంప్రదాయాలు, చరిత్రను భవిష్యత్ తరాలకు అందించే కేంద్రాలుగా తీర్చిదిద్దాలని కోరారు. దెరంగుల బ్రహ్మం గారు మాట్లాడుతూ సంచార జాతుల పట్ల ప్రభుత్వానికి ప్రత్యేక బాధ్యత ఉందన్నారు. ప్రతి కులానికి ఆత్మగౌరవ భవనం నిర్మించి ఇవ్వడంతో పాటు, వాటి నిర్వహణకు కూడా ప్రభుత్వం తగిన నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.

**నాయకుల ప్రధాన డిమాండ్లు**

సంచార జాతులకు చెందిన ప్రతి కులానికి ప్రభుత్వమే ఆత్మగౌరవ భవనం నిర్మించి ఇవ్వాలి.

ఆత్మగౌరవ భవనాల కోసం ప్రభుత్వమే స్థలం కేటాయించాలి.

భవనాల నిర్మాణానికి ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి.

ఆయా కులాల చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించే విధంగా భవనాలను అభివృద్ధి చేయాలి.

భవనాల నిర్వహణకు ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించాలి.

సంచార, విముక్త జాతుల అభివృద్ధికి ప్రత్యేక సంక్షేమ ప్రణాళిక రూపొందించాలి.

సంచార జాతుల యువతకు విద్య, ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలి.

నామినేటెడ్ పదవుల్లో సంచార జాతులకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలి.

"ఆత్మగౌరవ భవనం అనేది కేవలం ఒక భవనం కాదు–ప్రతి సంచార జాతి కులం యొక్క చరిత్ర, సంస్కృతి, ఐక్యతకు ప్రతీక. అందుకే వాటిని ప్రభుత్వమే నిర్మించి ఇవ్వాలి" అని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ పొదిలి నరసింహారావు, పూసల శ్రీ షేక్ మస్తాన్, గారడీ సాయిబు శ్రీ పఠాన్ బడే ఖాన్, శ్రీ బత్తుల గోపాల్, శ్రీ ఒర్సు కృష్ణ, శ్రీ మల్లూరు కృష్ణయ్య, శ్రీ బాలేఘాట్ నరసింహారావు తదితర ముఖ్య అతిథులు పాల్గొన్నారు. అలాగే చల్లాయాలద్రి, వల్లెపు హరిష్, నాగేశ్వరరావు, రాము, ఉపేందర్, రాములు, పెనుగొండ వీరయ్య, వెంకన్న, వేముల వెంకటనారాయణ, సర్వేశ్, ఎడుకొండలు, తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు తదితర సంచార జాతుల ప్రతినిధులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీపై పెట్టిన అక్రమ కేసులు వెంటనే ఎత్తివేయాలి

### మల్లికార్జున్ ఖర్గే ని అవమానించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి..

### కుల వివక్షకు వ్యతిరేకంగా ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్..





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; సెప్టెంబర్ 04 (పోరు తెలంగాణ న్యూస్);** కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే గారిపై కుల వివక్షకు పాల్పడిన ఘటనను ప్రశ్నించిన లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పై కేంద్ర ప్రభుత్వం అక్రమ కేసులు నమోదు చేయడాన్ని నిరసిస్తూ కామారెడ్డి జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. నిజాంసాగర్ చౌరస్తా నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు కాంగ్రెస్ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ముఖ్య అతిథిగా హాజరుకాగా, జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు , మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి , డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ గారు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ. దేశంలో కుల వివక్షకు, అంటరానితనానికి, మనిషిని మనిషిగా తక్కువ చేసి చూసే విధానాలకు స్థానం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే పాల్గొన్న సభా ప్రాంగణాన్ని గంగా జలాలతో శుద్ధి చేశారంటూ వచ్చిన ఘటన తీవ్రంగా ఖండించదగినదని అన్నారు. ఖర్గే ఒక దళిత నాయకుడు కావడం వల్ల ఆయన పాల్గొన్న ప్రదేశాన్ని శుద్ధి చేయాల్సిన పరిస్థితి వచ్చిందని భావించడం అత్యంత దురదృష్టకరం. ఇది కేవలం ఖర్గే గారిని అవమానించడం కాదు.. రాజ్యాంగాన్ని, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను అవమానించడమే అని షబ్బీర్ అలీ అన్నారు. కుల వివక్షకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచీ పోరాటం చేస్తూనే ఉందని, భవిష్యత్తులో కూడా అదే స్ఫూర్తితో పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. కులం మనిషి పుట్టుకను నిర్ణయించవచ్చు కానీ అతని గౌరవాన్ని నిర్ణయించదు. ప్రతి భారతీయుడికి ఆత్మగౌరవంతో జీవించే హక్కు ఉంది. రాజ్యాంగం ఇచ్చిన సమానత్వాన్ని ఎవరూ కాలరాయలేరుఅని అన్నారు. ప్రజా సమస్యలను ప్రశ్నిస్తున్న రాహుల్ గాంధీ గారి గొంతును అక్రమ కేసులతో అణచివేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందని షబ్బీర్ అలీ ఆరోపించారు. ప్రజల తరఫున ప్రశ్నించడం రాహుల్ గాంధీ గారి హక్కు. ప్రశ్నించే గొంతును కేసులతో భయపెట్టాలని చూస్తే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరింత బలంగా ప్రజల మధ్య నిలబడతారు. రాహుల్ గాంధీపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలి" అని డిమాండ్ చేశారు. ఖర్గే ని అవమానించిన ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. కేసీఆర్ ప్రతిపక్ష నేత పదవికి రాజీనామా చేయాలి -- షబ్బీర్ అలీ.. బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై షబ్బీర్ అలీ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. పదేళ్ల అధికారంలో ఉన్న కేసీఆర్ ఇప్పుడు ప్రతిపక్ష నాయకుడిగా కూడా ప్రజలకు అందుబాటులో లేకుండా పోయారు. ప్రజల కోసం పనిచేయని నాయకుడికి ప్రతిపక్ష నాయకుడి పదవి ఎందుకు? ప్రజల సమస్యలను పట్టించుకోని కేసీఆర్ వెంటనే ప్రతిపక్ష నాయకుడి పదవికి రాజీనామా చేయాలి" అని షబ్బీర్ అలీ డిమాండ్ చేశారు.

**కామారెడ్డి ప్రజలను కేసీఆర్ క్షమాపణ కోరాలని అన్నారు.**

కామారెడ్డి నుంచి పోటీ చేసిన కేసీఆర్.. ఈ ప్రాంత ప్రజలకు ఏం చేశారు వారి సమస్యల గురించి అసెంబ్లీలో ఏం మాట్లాడారు ప్రజలకు చెప్పాలి. వరదలు, భారీ వర్షాలతో ప్రజలు తీవ్రంగా నష్టపోయిన సమయంలో బాధితులను పరామర్శించడానికి కూడా కేసీఆర్ రాలేదు. కేటీఆర్ రాలేదు. బీఆర్ఎస్ నాయకత్వం ప్రజల పక్కన నిలబడలేదు" అని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీకి భారీగా నిధులు ఉన్నాయని చెబుతున్నప్పటికీ, కామారెడ్డి ప్రజలకు కనీస సహాయం కూడా చేయలేదని ఆరోపించారు. "బీఆర్ఎస్ ఖాతాలో వందల కోట్ల రూపాయల నిధులు ఉన్నాయని చెబుతున్నారు. కామారెడ్డిలో పోటీ చేసిన కేసీఆర్ ఆ నిధుల నుంచి ఈ ప్రాంత ప్రజలకు ఎంత సహాయం చేశారు? ఒక్క రూపాయి అయినా ఇచ్చారా? ప్రజలు దీనిపై సమాధానం కోరుతున్నారు" అని షబ్బీర్ అలీ ప్రశ్నించారు.

**వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనపై చర్చకు సిద్ధం..**

తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల మన్ననలు పొందుతున్నాయని షబ్బీర్ అలీ అన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఏమి చేసింది? కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల్లో ఏమి చేసింది? ప్రజల ముందే చర్చకు మేము సిద్ధంగా ఉన్నాం. పదేళ్ల బీఆర్ఎస్ పాలనను, కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనను అభివృద్ధి, సంక్షేమం, విద్య, వైద్యం, రైతులు, మహిళలు, యువత, పేదల సంక్షేమం వంటి అన్ని అంశాల్లో పోల్చుకుందాం" అని సవాల్ విసిరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రైతులకు మద్దతు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్, సంక్షేమ పథకాలు, ఇందిరమ్మ ఇళ్లు, స్మార్ట్ రేషన్ కార్డులు, విద్యా సంస్థల అభివృద్ధి, ఆరోగ్య రంగంలో మౌలిక వసతుల బలోపేతం వంటి కార్యక్రమాలను ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తోందని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు.. చేతల ప్రభుత్వం. ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడమే మా లక్ష్యం" అని షబ్బీర్ అలీ అన్నారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్, గ్రంథాలయ చైర్మన్ చంద్రకాంత్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఐరేని సందీప్, పీసీసీ జనరల్ సెక్రటరీ ఇంద్రకరణ్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్,,రాజా చైర్మన్లు గూడెం శ్రీనివాస్ రెడ్డి, అంతంపల్లి సుధాకర్ రెడ్డి, భీమ్ రెడ్డి, నవసిలాల్ నాయక్ , అనంత రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షు నరేందర్ రెడ్డి, పాత రాజు, అంకం కృష్ణారావు, ఆశబోయిన శ్రీనివాస్ , రాజా గౌడ్ , జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, మహిళా కాంగ్రెస్, ప్రజాప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళ సంఘం భవనాలకు స్థలం పరిశీలన





**కామారెడ్డి జిల్లా ప్రతి నిధి:సెప్టెంబర్ 4(పోరు తెలంగాణ న్యూస్:) :** ప్రభుత్వం మహిళల అభివృద్ధి, అభ్యున్నతి కోసం వ్యవసాయ గోదాంలు మరియు మొక్కజొన్న ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు లో భాగంగాదోమకొండ మండలానికి హైదరాబాద్ నుండి ఇక్రిశాట్ సైంటిస్ట్ హర్షవర్ధన్ రావడం జరిగింది. ఐకెపి సిబ్బందితో మాట్లాడుతూ మహిళ రైతులు పండిస్తున్న పంటలను కొనుగోలు మరియు అమ్మకాలు చేస్తున్న క్రమంలో సరియైన ధర పొందడానికి ఈ గోదాంలు ఉపయోగపడతాయి. పంటల సాగు ద్వారా వచ్చే విత్తనాలను ప్రాసెసింగ్ చేసి, ప్యాక్ చేసి మహిళా పారిశ్రామిక వేత్తలను చేయాలని ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉందని తెలిపారు. రెండు యూనిట్లు ఏర్పాటు చేయు స్థలాన్ని పరిశీలించడం జరిగింది. పనులు త్వరగా పూర్తి చేసి మహిళలకు అందుబాటులోకి తీసుకు రావాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ సురేష్ కుమార్, ఇక్రిశాట్ కో ఆర్డినేటర్లు లక్ష్మీకాంత్, యశ్వంత్, జీజీపీ అశోక్, ఏపీఎం శ్రీనివాస్, పిపీసీ సీఈఓ రవి కుమార్,వివోఏ హేమలత తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ్‌నగర్‌లో రూ.కోటితో పార్క్, స్విమ్మింగ్ పూల్ అభివృద్ధి పనులు ప్రారంభం



**పోరు తెలంగాణ సెప్టెంబర్ 04: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ పట్టణంలోని ఆదర్శ్‌నగర్‌లో రూ.1 కోటి వ్యయంతో పార్క్, స్విమ్మింగ్ పూల్ అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయి. ఈ పనుల పూర్తయిన తర్వాత పట్టణ ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణంతో పాటు క్రీడా, ఆరోగ్య సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయి. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్, సిర్పూర్ శాసనసభ్యులు పాల్వాయి హరీష్ బాబు, మున్సిపల్ చైర్మన్ షాహిన్ సుల్తానాతో పాటు మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# భీమారం లో శనివారం ఉచిత వైద్య శిబిరం






**పోరు తెలంగాణ, మంచిర్యాల,సెప్టెంబర్ 4 :** భీమారం మండల కేంద్రంలో సెప్టెంబర్ 5వ తేదీన ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నారు. స్థానిక డాక్టర్ రంజిత్ కుమార్ మాన్విక్ క్లినిక్ లో సన్ రైస్ హాస్పిటల్ కరీంనగర్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహిస్తున్నారు. భీమారం మండల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని నిర్వాహకులు తెలిపారు. ఈ శిబిరంలో ఉచితంగా వైద్య పరీక్ష నిర్వహించి మందులు పంపిణీ చేస్తారని తెలిపారు.

# ఈ వి ఎం గోదాము వద్ద పటిష్టమైన బందోబస్తు చర్యలు

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్



**పోరు తెలంగాణ, మంచిర్యాల,సెప్టెంబర్ 4, 2026 :** ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు భద్రపరిచిన గోదాము వద్ద పటిష్టమైన బందోబస్తు చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల ఈ వి ఎం గోదామును జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి సందర్శించి బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల గోదాము వద్ద పోలీసు సిబ్బంది సమన్వయంతో పటిష్టమైన బందోబస్తు చేపట్టడంతో పాటు 24 గంటలు సి.సి. కెమెరాల ద్వారా పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. భద్రత సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని తెలుపుతూ పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సీలింగ్ ఫ్యాన్ మొరాయిస్తోందా జెట్ స్పీడ్ లో తిరగాలంటే ఈ టిప్స్ ట్రై చేయండి



చలికాలంలో ఒక్క నెంబర్ ఫ్యాన్ స్పీడ్ కే చలి తట్టుకోలేం. అదే ఎండాకాలం వచ్చిందంటే ఫుల్ స్పీడ్ లో పెట్టినా గాలి ఆడదు. దీంతో సమ్మర్ సీజన్ మొత్తం చెమటలతోనే గడిచిపోతుంది. అయితే, ఈ సీలింగ్ ఫ్యాన్ ను ఒక్కసారి ముందే చెక్ చేసుకుంటే ఈ బాధలు తప్పుతాయి. మీ ఫ్యాన్ స్పీడ్ ను పెంచేందుకు ఈ టిప్స్ ట్రై చేస్తే సూపర్ ఫాస్ట్ గా తిరుగుతుంది. వేసవి వేడిలో సీలింగ్ ఫ్యాన్ నెమ్మదిగా తిరిగితే చల్లని గాలి అందక ఇబ్బంది పడతాం. అయితే, కొన్ని సులభమైన చిట్కాలతో ఫ్యాన్ వేగాన్ని పెంచి, గదిని చల్లగా మార్చవచ్చు. మీ ఫ్యాన్‌ను సూపర్ స్పీడ్‌తో తిరిగేలా చేసేయొచ్చు. అందుకు ఈ 8 టిప్స్ పనిచేస్తాయి. వీటిని సరిచేస్తే ఎంత పాత ఫ్యాన్ అయినా సూపర్ స్పీడ్ తో తిరగాల్సిందే. అవేంటో చూసేద్దాం..

ఫ్యాన్ శుభ్రం చేయడం

ఫ్యాన్ రెక్కలపై దుమ్ము, ధూళి పేరుకుపోతే గాలి ప్రవాహం తగ్గుతుంది. ఫలితంగా, ఫ్యాన్ నెమ్మదిగా తిరుగుతుంది. ఈ సమస్యను పరిష్కరించడానికి, ఫ్యాన్‌ను ఆపి, రెక్కలను తడి గుడ్డతో తుడవాలి. రెక్కల రెండు వైపులా శుభ్రం చేయడం ముఖ్యం. అలాగే, ఫ్యాన్ మోటార్ దగ్గర ఉండే బేరింగ్‌లను కూడా శుభ్రపరచాలి. దీనివల్ల రాపిడి తగ్గి, ఫ్యాన్ సాఫీగా తిరుగుతుంది. ప్రతి 15 రోజులకు ఒకసారి ఫ్యాన్‌ను శుభ్రం చేస్తే మంచి ఫలితాలు కనిపిస్తాయి.

కెపాసిటర్ పరిశీలన

సీలింగ్ ఫ్యాన్ వేగాన్ని నియంత్రించే ముఖ్యమైన భాగం కెపాసిటర్. ఇది మోటార్‌కు అవసరమైన శక్తిని అందిస్తుంది. కెపాసిటర్ పాడైతే, ఫ్యాన్ నెమ్మదిగా తిరుగుతుంది లేదా పూర్తిగా ఆగిపోతుంది. కెపాసిటర్ సమస్యను గుర్తించడానికి, ఫ్యాన్ హమ్ చేస్తుందా లేదా చేతితో రెక్కలను తిప్పాల్సి వస్తుందా అని చూడాలి. అలాంటి సంకేతాలు కనిపిస్తే, ఎలక్ట్రీషియన్ సహాయంతో కెపాసిటర్‌ను మార్చాలి. కొత్త కెపాసిటర్ కొనేటప్పుడు, పాత కెపాసిటర్‌తో సమానమైన వోల్టేజ్, కెపాసిటెన్స్ ఉన్నది ఎంచుకోవాలి.

బేరింగ్‌లకు లూబ్రికేషన్

ఫ్యాన్ మోటార్‌లోని బేరింగ్‌లు సాఫీగా తిరగడానికి సహాయపడతాయి. కాలక్రమేణా, ఈ బేరింగ్‌లు దుమ్ము, ధూళితో నిండి, రాపిడి పెరుగుతుంది. ఫలితంగా, ఫ్యాన్ వేగం తగ్గుతుంది. ఈ సమస్యను పరిష్కరించడానికి, బేరింగ్‌లను శుభ్రపరిచి, లూబ్రికేటింగ్ ఆయిల్ వేయాలి. లూబ్రికేషన్ వల్ల రాపిడి తగ్గి, ఫ్యాన్ వేగవంతంగా తిరుగుతుంది. అయితే, బేరింగ్‌లు పూర్తిగా దెబ్బతిన్నట్లయితే, వాటిని మార్చడం మంచిది.

వోల్టేజ్ సరిచూసుకోవడం

ఫ్యాన్ వేగం వోల్టేజ్‌పై ఆధారపడి ఉంటుంది. ఇంట్లో వోల్టేజ్ తక్కువగా ఉంటే, ఫ్యాన్ నెమ్మదిగా తిరుగుతుంది. ఈ సమస్యను పరిష్కరించడానికి, ఇంటి వైరింగ్‌ను ఎలక్ట్రీషియన్‌తో చెక్ చేయించాలి. అవసరమైతే, వోల్టేజ్ స్టెబిలైజర్ ఉపయోగించడం మంచిది. సరైన వోల్టేజ్ అందితే, ఫ్యాన్ గరిష్ట వేగంతో తిరుగుతుంది.

రిమోట్ కంట్రోల్ సమస్యలు

రిమోట్ కంట్రోల్ ఉన్న ఫ్యాన్‌లలో, రిమోట్ సిగ్నల్ ఇబ్బందులు లేదా బ్యాటరీ సమస్యల వల్ల వేగం తగ్గవచ్చు. రిమోట్ బ్యాటరీలను మార్చి, ఫ్యాన్‌కు ఎలాంటి అడ్డంకులు లేకుండా ఉపయోగించాలి. అలాగే, రిమోట్ సరిగ్గా పనిచేస్తుందో లేదో చెక్ చేయాలి. సమస్య కొనసాగితే, రిమోట్‌ను రీసెట్ చేయడం లేదా మార్చడం అవసరం.

మోటార్ సమస్యలు

ఫ్యాన్ మోటార్‌లో దుమ్ము, ధూళి చేరడం వల్ల కూడా వేగం తగ్గవచ్చు. మోటార్‌ను శుభ్రపరిచి, లూబ్రికేషన్ చేస్తే సమస్య తొలగవచ్చు. అయితే, మోటార్ పూర్తిగా దెబ్బతిన్నట్లయితే, దానిని మార్చడం లేదా కొత్త ఫ్యాన్ కొనడం మంచిది. మోటార్ పరిమాణం ఫ్యాన్ రెక్కలకు సరిపడినది కాకపోతే కూడా వేగం తగ్గుతుంది. అందుకే, ఫ్యాన్ కొనేటప్పుడు మోటార్ సామర్థ్యాన్ని చెక్ చేయాలి.

ఫ్యాన్ రెక్కల సమతుల్యత

ఫ్యాన్ రెక్కలు సమతుల్యంగా లేకపోతే, ఫ్యాన్ నెమ్మదిగా తిరుగుతుంది. రెక్కలు వంగిపోయాయా లేదా సరిగ్గా బిగించలేదా అని చూడాలి. అవసరమైతే, రెక్కలను సరిచేయడం లేదా మార్చడం మంచిది. సరైన పరిమాణంలో, బరువులో ఉన్న రెక్కలు ఫ్యాన్ వేగాన్ని పెంచుతాయి.

కొత్త ఫ్యాన్ కొనుగోలు

పై దశలన్నీ పాటించినా ఫ్యాన్ వేగం పెరగకపోతే, కొత్త ఫ్యాన్ కొనడం మంచిది. సాధారణంగా, సీలింగ్ ఫ్యాన్ 10-20 సంవత్సరాలు పనిచేస్తుంది. దాని జీవితకాలం ముగిస్తే, కొత్త ఫ్యాన్‌తో మంచి గాలి ప్రవాహాన్ని పొందవచ్చు. కొత్త ఫ్యాన్ కొనేటప్పుడు, గది పరిమాణానికి తగిన రెక్కల పరిమాణం, మోటార్ సామర్థ్యం, శక్తి సామర్థ్యం గలది ఎంచుకోవాలి.

# మే నెలలో టూర్ ప్లాన్ చేస్తున్నారా సమ్మర్లో ఈ బెస్ట్ ప్లేసెస్ మిస్సవ్వకండి











మే నెలలో భారతదేశంలోని ఈ గమ్యస్థానాలు చల్లని వాతావరణం, సుందరమైన ప్రకృతి దృశ్యాలతో పర్యాటకులకు ఆహ్లాదకరమైన అనుభవాన్ని అందిస్తాయి. ఊటీ, కొడైకానల్, మున్నార్‌లలోని కొండల సౌందర్యం, కన్యాకుమారిలో సముద్ర సంగమం, యెలగిరిలో నిర్మానుష్య వాతావరణం ప్రతి పర్యాటకుడికీ విభిన్న అనుభవాలను పంచుతాయి. ఈ సమ్మర్ సెలవులను ఈ ప్రదేశాల్లో గడపడం ద్వారా మీరు ప్రకృతితో మమేకమై, మరపురాని జ్ఞాపకాలను సృష్టించుకోవచ్చు.

### 1.యెలగిరి, తమిళనాడు

తమిళనాడులోని వెల్లూరు జిల్లాలో ఉన్న యెలగిరి, నిర్మానుష్యమైన కొండ స్థలంగా పర్యాటకులను ఆకర్షిస్తుంది. నాలుగు కొండల మధ్య ఉన్న ఈ ప్రాంతం స్వచ్ఛమైన తేనె, సుందరమైన లోయలతో ప్రసిద్ధి చెందింది. పుంగనూర్ సరస్సులో బోటింగ్, స్వామిమలై హిల్ వద్ద ట్రెక్కింగ్, జలగంపరై జలపాతం సందర్శన ఇక్కడి ప్రధాన ఆకర్షణలు. మే నెల చివరిలో జరిగే సమ్మర్ ఫెస్టివల్ సాంస్కృతిక కార్యక్రమాలు, పుష్ప ప్రదర్శనలతో పర్యాటకులను ఆకట్టుకుంటుంది.

1.యెలగిరి, తమిళనాడు తమిళనాడులోని వెల్లూరు జిల్లాలో ఉన్న యెలగిరి, నిర్మానుష్యమైన కొండ స్థలంగా పర్యాటకులను ఆకర్షిస్తుంది. నాలుగు కొండల మధ్య ఉన్న ఈ ప్రాంతం స్వచ్ఛమైన తేనె, సుందరమైన లోయలతో ప్రసిద్ధి చెందింది. పుంగనూర్ సరస్సులో బోటింగ్, స్వామిమలై హిల్ వద్ద ట్రెక్కింగ్, జలగంపరై జలపాతం సందర్శన ఇక్కడి ప్రధాన ఆకర్షణలు. మే నెల చివరిలో జరిగే సమ్మర్ ఫెస్టివల్ సాంస్కృతిక కార్యక్రమాలు, పుష్ప ప్రదర్శనలతో పర్యాటకులను ఆకట్టుకుంటుంది.

**1 / 5**

### 2. కొడైకానల్, తమిళనాడు

తమిళనాడులోని పళని కొండల్లో ఉన్న కొడైకానల్, "కొండల యువరాణి"గా పిలవబడుతుంది. ఈ హిల్ స్టేషన్ దట్టమైన అడవులు, జలపాతాలు, పొగమంచుతో కూడిన లోయలతో ప్రకృతి ప్రేమికులకు స్వర్గధామంగా ఉంటుంది. కొడై సరస్సులో బోటింగ్, కోకర్స్ వాక్‌లో సూర్యోదయ దృశ్యాలు, పిల్లర్ రాక్స్ వద్ద ప్రకృతి సౌందర్యం ఆస్వాదించడం ఇక్కడి ప్రత్యేకతలు. మే నెలలో చల్లని వాతావరణం ఈ ప్రాంతాన్ని కుటుంబ సెలవులకు అనువైన గమ్యస్థానంగా చేస్తుంది.

2. కొడైకానల్, తమిళనాడు తమిళనాడులోని పళని కొండల్లో ఉన్న కొడైకానల్, "కొండల యువరాణి"గా పిలవబడుతుంది. ఈ హిల్ స్టేషన్ దట్టమైన అడవులు, జలపాతాలు, పొగమంచుతో కూడిన లోయలతో ప్రకృతి ప్రేమికులకు స్వర్గధామంగా ఉంటుంది. కొడై సరస్సులో బోటింగ్, కోకర్స్ వాక్‌లో సూర్యోదయ దృశ్యాలు, పిల్లర్ రాక్స్ వద్ద ప్రకృతి సౌందర్యం ఆస్వాదించడం ఇక్కడి ప్రత్యేకతలు. మే నెలలో చల్లని వాతావరణం ఈ ప్రాంతాన్ని కుటుంబ సెలవులకు అనువైన గమ్యస్థానంగా చేస్తుంది.

**2 / 5**

### కన్యాకుమారి, తమిళనాడు

భారతదేశంలోని దక్షిణాంత్య గమ్యస్థానమైన కన్యాకుమారి, మూడు సముద్రాల సంగమ స్థానంగా ప్రసిద్ధి చెందింది. ఈ ప్రాంతంలో సూర్యోదయ, సూర్యాస్తమయ దృశ్యాలు అద్భుతంగా ఉంటాయి. వివేకానంద రాక్ మెమోరియల్, తిరువళ్లువర్ విగ్రహం, కుమారి అమ్మన్ ఆలయం ఇక్కడి ప్రధాన ఆకర్షణలు. మే నెలలో వాతావరణం వేడిగా ఉన్నప్పటికీ, సముద్ర గాలులు ఆహ్లాదకరమైన అనుభవాన్ని అందిస్తాయి. ఈ ప్రదేశం ఆధ్యాత్మిక, సాంస్కృతిక పర్యాటనకు అనువైనది. కన్యాకుమారి, తమిళనాడు భారతదేశంలోని దక్షిణాంత్య గమ్యస్థానమైన కన్యాకుమారి, మూడు సముద్రాల సంగమ స్థానంగా ప్రసిద్ధి చెందింది. ఈ ప్రాంతంలో సూర్యోదయ, సూర్యాస్తమయ దృశ్యాలు అద్భుతంగా ఉంటాయి. వివేకానంద రాక్ మెమోరియల్, తిరువళ్లువర్ విగ్రహం, కుమారి అమ్మన్ ఆలయం ఇక్కడి ప్రధాన ఆకర్షణలు. మే నెలలో వాతావరణం వేడిగా ఉన్నప్పటికీ, సముద్ర గాలులు ఆహ్లాదకరమైన అనుభవాన్ని అందిస్తాయి. ఈ ప్రదేశం ఆధ్యాత్మిక, సాంస్కృతిక పర్యాటనకు అనువైనది.

**3 / 5**

### ఊటీ, తమిళనాడు

తమిళనాడులోని నీలగిరి కొండల్లో ఉన్న ఊటీ, సమ్మర్ సెలవులకు అనువైన గమ్యస్థానం. ఈ కొండ స్థలం చల్లని వాతావరణం, ఆకుపచ్చని తేయాకు తోటలు, సుందరమైన సరస్సులతో పర్యాటకులను ఆకర్షిస్తుంది. ఊటీ సరస్సులో బోటింగ్, బొటానికల్ గార్డెన్ సందర్శన, నీలగిరి మౌంటైన్ రైల్వేలో ప్రయాణం ఇక్కడి ప్రధాన ఆకర్షణలు. డోడ్డబెట్ట శిఖరం నుంచి కనిపించే పరిసర ప్రాంతాల విహంగ వీక్షణం పర్యాటకులకు మరపురాని అనుభవాన్ని అందిస్తుంది. మే నెలలో ఇక్కడ జరిగే ఫ్లవర్ షో సందర్శకులకు అద్భుతమైన అనుభూతిని పంచుతుంది. ఊటీ, తమిళనాడు తమిళనాడులోని నీలగిరి కొండల్లో ఉన్న ఊటీ, సమ్మర్ సెలవులకు అనువైన గమ్యస్థానం. ఈ కొండ స్థలం చల్లని వాతావరణం, ఆకుపచ్చని తేయాకు తోటలు, సుందరమైన సరస్సులతో పర్యాటకులను ఆకర్షిస్తుంది. ఊటీ సరస్సులో బోటింగ్, బొటానికల్ గార్డెన్ సందర్శన, నీలగిరి మౌంటైన్ రైల్వేలో ప్రయాణం ఇక్కడి ప్రధాన ఆకర్షణలు. డోడ్డబెట్ట శిఖరం నుంచి కనిపించే పరిసర ప్రాంతాల విహంగ వీక్షణం పర్యాటకులకు మరపురాని అనుభవాన్ని అందిస్తుంది. మే నెలలో ఇక్కడ జరిగే ఫ్లవర్ షో సందర్శకులకు అద్భుతమైన అనుభూతిని పంచుతుంది.

**4 / 5**

### 3. డార్జిలింగ్, పశ్చిమ బెంగాల్

డార్జిలింగ్ భారతదేశంలో మే నెలలో ప్రయాణించడానికి ఉత్తమమైన ప్రదేశాలలో ఒకటి, దాని మనోహరమైన టీ తోటలు కాంచన్‌జంగా దృశ్యాలతో. ఈ పశ్చిమ బెంగాల్ హిల్ స్టేషన్ పర్వతాలు, సూర్యోదయం స్థానిక టీని ఇష్టపడే వారికి ఆనందంగా ఉంటుంది. మీరు నగరంలో ఉండి, ఈ నిర్మాణాన్ని సందర్శించాలనుకుంటే, ఉత్కంఠభరితమైన సూర్యోదయ దృశ్యాన్ని చూడటానికి టైగర్ హిల్ మీ జాబితాలో ఉండాలి. డార్జిలింగ్, పశ్చిమ బెంగాల్ డార్జిలింగ్ భారతదేశంలో మే నెలలో ప్రయాణించడానికి ఉత్తమమైన ప్రదేశాలలో ఒకటి, దాని మనోహరమైన టీ తోటలు కాంచన్‌జంగా దృశ్యాలతో. ఈ పశ్చిమ బెంగాల్ హిల్ స్టేషన్ పర్వతాలు, సూర్యోదయం స్థానిక టీని ఇష్టపడే వారికి ఆనందంగా ఉంటుంది. మీరు నగరంలో ఉండి, ఈ నిర్మాణాన్ని సందర్శించాలనుకుంటే, ఉత్కంఠభరితమైన సూర్యోదయ దృశ్యాన్ని చూడటానికి టైగర్ హిల్ మీ జాబితాలో ఉండాలి.

# కాంగ్రెస్ పార్టీ హామీలను అమలు చేయాలి

## బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు జగదీష్ డిమాండ్....



**పోరు తెలంగాణ సెప్టెంబర్ 04: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా తిర్యాణి మండలంలో కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలను వెంటనే అమలు చేయాలని దీ=ా పార్టీ అధ్యక్షుడు జగదీష్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల పాలన హింసాత్మకమని ఆయన ఎద్దేవ చేశారు. అంతకుముందు రోడ్డు మీదనే పార్టీ శ్రేణుల తో కలిసి వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు అవుతున్నా ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని ఆరోపించారు. 420 హామీల పేరుతో ప్రజలను మోసం చేశారని, రుణమాఫీ, రైతు భరోసా, మహాలక్ష్మి పథకాలు సక్రమంగా అమలవడం లేదని విమర్శించారు. వెంటనే హామీలు అమలు చేయాలని, లేకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. 6 గ్యారంటీలతో తెలంగాణ ప్రజలను మోసం చేసిన గొప్ప వ్యక్తి రేవంత్ రెడ్డి అని మండిపడ్డారు. రైతు బీమా రావడంలేదని ఆరోపించారు. షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి పై కిటుకులు పెట్టి పథకాలను బంద్ చేసే కార్యక్రమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ముందటి చేసుకుందని మండిపడ్డారు ప్రజలు అంత గమనిస్తున్నారని రాబోయే కాలంలో రేవంత్ రెడ్డిని గద్దె దించి కేసీఆర్ ను గద్దెకిచ్చే సమయం కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారని ఆయన అన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయక కెసిఆర్ ను రాజీనామా చేయమనడం విడ్డూరంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ చుంచు శ్రీనివాస్, వైస్ చైర్మన్ టెంట్ శ్రీనివాస్ మాజీ ఎంపీపీ శ్రీదేవి మాజీ జెడ్పిటిసి అత్రం చంద్రశేఖర్ వేద్మ కమల, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ముత్యం రాజయ్య, బుర్ర మధుకర్, వాసాల సత్యనారాయణ, ఆకుల సత్తయ్య, చేని రమేష్, వివిధ గ్రామాల సర్పంచులు ఉపసర్పంచులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అనుచిత వాక్యాలు చేస్తే సహించేది లేదు

## ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండ విట్టల్....



**పోరు తెలంగాణ సెప్టెంబర్ 04: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా రాజకీయాల్లో మాటల యుద్ధం తారస్థాయికి చేరింది. రాబోయే ఎన్నికల్లో తన గెలుపును ఎవరూ అడ్డుకోలేరని, దమ్ముంటే తన గెలుపును ఆపి చూపాలని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విట్టల్ మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్పకు సవాల్ విసిరారు.కాగజ్‌నగర్ పట్టణంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన అత్యవసర మీడియా సమావేశంలో దండే విట్టల్ ప్రత్యర్థులపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. ఎన్నికల్లో గెలిచిన తర్వాత ఎవరు ఏం చేశారో, ఎవరు ఏం చేయబోతున్నారో ప్రజల ముందే తేల్చుకుందామని అన్నారు. కౌటాలలో జరిగిన సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలపై దండే విట్టల్ తీవ్రంగా స్పందించారు. ముఖ్యమంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. సీఎంపై వ్యాఖ్యలు చేసే విషయంలో జాగ్రత్తగా ఉండాలని ఘాటైన వ్యాఖ్యలు చేశారు. 22-A నిషేధిత జాబితా, భూ సమస్యలకు గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోని ధరణి పోర్టల్‌లోని లోపాలే కారణమని దండే విట్టల్ ఆరోపించారు. సిర్పూర్ నియోజకవర్గ ప్రజల సమస్యలపై ప్రస్తుతం మాట్లాడుతున్న నాయకులు గతంలో ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. తుమ్మిడి హెట్టి వద్ద ఉండాల్సిన ప్రాజెక్టును కాళేశ్వరానికి తరలించే సమయంలో ఎందుకు అడ్డుకోలేదని, కనీసం ప్రభుత్వానికి వినతిపత్రం కూడా ఎందుకు సమర్పించలేదని నిలదీశారు. గతంలో సుదీర్ఘకాలం నియోజకవర్గంపై ఆధిపత్యం చెలాయించిన నాయకుల తీరును ప్రజలు గమనిస్తున్నారని వ్యాఖ్యానించారు. ఎమ్మెల్సీ దండే విట్టల్ చేసిన ఈ వ్యాఖ్యలు సిర్పూర్ నియోజకవర్గ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.

# గ్యాస్ అసిడిటీతో ఇబ్బంది పడుతున్నారా ఉపశమనం కోసం ఈ యోగాసనాలు చేయండి



గ్యాస్, అసిడిటీ, మలబద్ధకం వంటి సమస్యలు ఈ రోజుల్లో చాలా సాధారణ ఆరోగ్య సమస్యలుగా మారాయి. దీనికి కారణం అనారోగ్యకరమైన జీవనశైలి, తప్పుడు ఆహారపు అలవాట్లు. అటువంటి పరిస్థితిలో కడుపు సంబంధిత సమస్యల నుంచి నివారణకు కొన్ని యోగా ఆసనాలు కూడా చేయవచ్చు. అవి ఏంటంటే.. నేటి బిజీ జీవనశైలిలో ప్రజలకు వ్యాయామం చేయడానికి చాలా తక్కువ సమయం దొరుకుతుంది. అంతేకాదు బయటి ఆహారం ఎక్కువగా తినడం, చెడు జీవనశైలి కారణంగా చాలా మందికి కడుపులో గ్యాస్, ఆమ్లత్వం లేదా మలబద్ధకం వంటి సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు. అటువంటి పరిస్థితిలో ఇటువంటి సమస్యల నుంచి బయటపడేందుకు బాధితులు రకరకాల మందులు తీసుకుంటారు. అనేక రకాల వంటింటి చిట్కాలను ట్రై చేస్తారు. అయితే ఎన్ని చేసినా కూడా ఒకొక్కసారి పెద్దగా ప్రభావం చూపించదు. మీరు కూడా ఈ కడుపు సంబంధిత సమస్యలతో బాధపడుతుంటే క్రమం తప్పకుండా యోగా సాధన చేయవచ్చు. ఇందుకు కొన్ని ఆసనాలు ఉన్నాయి.. వీటిని సాధన చేయడం వల్ల గ్యాస్, ఆమ్లత్వం, మలబద్ధకం వంటి సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది. దీని గురించి యోగా నిపుణుల సలహా తెలుసుకుందాం. వజ్రాసనం, నౌకాసనం, అర్ధ మత్స్యేంద్రాసనం, పవనముక్తాసనం, భుజంగాసనం ద్వారా గ్యాస్, అసిడిటీ, మలబద్ధకం వంటి కడుపు సంబంధిత సమస్యల నుంచి ఉపశమనం పొందవచ్చని యోగా నిపుణుడు డాక్టర్ సంపూర్ణ తెలిపారు. మీరు ఈ యోగాసనాలను ప్రతిరోజూ ఉదయం ఖాళీ కడుపుతో క్రమం తప్పకుండా సాధన చేయాలి. కపాలభాతి, భస్త్రికా వంటి ప్రాణాయామం కూడా చాలా ప్రభావవంతంగా ఉంటాయి.

### పూర్వీకుల మేధస్సుకి చిహ్నం ఈ 8 శివాలయాలు.. ఒకే రేఖాంశంపై నిర్మాణం

**నౌకాసనం:** నౌకాసన చేయడానికి ముందుగా యోగా మ్యాట్ మీద మీ వీపుపై పడుకుని, మీ చేతులను మీ తొడల దగ్గర నేలపై ఉంచండి. శరీరాన్ని నిటారుగా .. వదులుగా ఉంచండి. దీని తరువాత శ్వాస తీసుకుంటూ, మీ తల, కాళ్ళు , మొత్తం శరీరాన్ని 30 నుండి 45 డిగ్రీల వరకు పైకి ఎత్తండి. శరీరాన్ని పడవ భంగిమలోకి తీసుకురావడానికి ప్రయత్నించండి. మీ పాదాల చీలమండలను మీ కళ్ళకు అనుగుణంగా తీసుకురండి. ఈ %ఎ%- ఆకారపు ఆకారంలో దాదాపు 20 నుంచి 30 సెకన్లు ఉండండి. నెమ్మదిగా గాలి వదిలి మీ సాధారణ స్థితికి తిరిగి చేరుకోండి.

**అర్ధ మత్స్యేంద్రాసనం:** అర్ధ మత్స్యేంద్రాసనము చేయడానికి ముందుగా యోగా మ్యాట్ మీద కూర్చోండి. దీని తరువాత కుడి కాలును వంచి, ఎడమ కాలు కింద ఉంచండి. దీని తరువాత ఎడమ కాలును వంచి కుడి కాలు వైపు ఉంచండి. కుడి చేతితో ఎడమ కాలు మోకాలిని పట్టుకుని, ఎడమ చేతిని వెనుకకు ఉంచాలి. మీ మెడను మీ ఎడమ భుజం వైపుకు వంచండి. ఈ స్థితిలో కొన్ని సెకన్ల పాటు ఉండి, ఆపై మరొక వైపు పునరావృతం చేయండి.

**వజ్రాసనము**: వజ్రాసనం జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. దీనిని చేయడానికి యోగా మ్యాట్ మీద మోకాళ్లపై కూర్చోండి. దీని తరువాత రెండు పాదాల బొటనవేళ్లను కలిపి, మడమలు పిరుదుల బయటి భాగాన్ని తాకే విధంగా కూర్చోవాలి. మెడ, వీపు, తలను నిటారుగా ఉంచండి. ఇప్పుడు మీ రెండు చేతులను మోకాళ్లపై ఉంచండి. సౌకర్యవంతమైన స్థితిలో కూర్చోండి. దీని తరువాత నెమ్మదిగా గాలి పీల్చుకుని, వదలండి. మొదట్లో ఈ స్థితిలో 15 నుంచి 20 నిమిషాలు కూర్చుని, క్రమంగా సమయాన్ని పెంచుకోండి.

**పవన్ముక్తాసనం:** పవనముక్తసనం జీర్ణక్రియను మెరుగుపరచడంలో కూడా సహాయపడుతుంది. గ్యాస్ సమస్య నుంచి ఉపశమనం కలిగిస్తుంది. ఈ యోగాసనం చేయడానికి యోగా మ్యాట్‌పై నేరుగా పడుకోండి. దీని తరువాత, శ్వాస తీసుకుంటూ కాళ్ళను 90 డిగ్రీల వరకు పెంచండి. ఇప్పుడు గాలి వదులుతూ మీ కాళ్ళను వంచండి. మీ మోకాళ్ళను మీ ఛాతీ వరకు తీసుకురావడానికి ప్రయత్నించండి. దీని తరువాత అరచేతితో మోకాళ్ళను పట్టుకోండి.

# నెయ్యితో ఇలా ఫేస్ ప్యాక్ ట్రై చేయండి బంగారు వర్ణంలో మెరిసిపోవడం పక్కా









ఆహారంలో నూనె కంటే నెయ్యి ఎల్లప్పుడూ మంచిదని పోషకాహార నిపుణులు చెబుతుంటారు. ఎందుకంటే ఆయుర్వేదంలో కూడా నెయ్యి మంచి ఆరోగ్యకరమైన పదార్థం పిలుస్తారు. నెయ్యి తీసుకోవడం వల్ల మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. నెయ్యితో ఆరోగ్యం మాత్రమే కాదు, ఆరోగ్యకరమైన, ప్రకాశించే, మచ్చలేని చర్మాన్ని అందించడంలో కూడా సహాయపడుతుంది. నెయ్యిలో ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు అలాగే విటమిన్లు %ూ, ఐ, జు, ఖ ఉంటాయి. నెయ్యిని ఆహారంలో భాగంగా మాత్రమే కాకుండా.. చర్మానికి అప్లై చేయటం వల్ల కూడా మీరు ఊహించని లాభాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం... ఇంట్లో ఉండే సాధారణ పదార్థలను నెయ్యితో కలిపి ఫేస్ ప్యాక్‌గా ఉపయోగించుకోవచ్చు. దీనిలో శనగపిండి, నెయ్యి ఫేస్ ప్యాక్ మీ చర్మాన్ని మృదువుగా, తాజాగా మార్చేస్తుంది. రెండు చెంచాల శనగపిండిని రెండు చెంచాల నెయ్యితో కలిపి పేస్ట్ తయారు చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని మీ ముఖంపై అప్లై చేసి దాదాపు 30 నిమిషాలు అలాగే ఉంచండి. దీని తరువాత చేతులతో స్మూత్‌గా మసాజ్ చేసుకోవాలి. అరగంట ఆరిన తరువాత ముఖాన్ని శుభ్రమైన నీటితో కడగాలి. క్రమంగా మీ ముఖంలో యవ్వనపు కాంతి పెరుగుతుంది. ఇంట్లో ఉండే సాధారణ పదార్థలను నెయ్యితో కలిపి ఫేస్ ప్యాక్‌గా ఉపయోగించుకోవచ్చు. దీనిలో శనగపిండి, నెయ్యి ఫేస్ ప్యాక్ మీ చర్మాన్ని మృదువుగా, తాజాగా మార్చేస్తుంది. రెండు చెంచాల శనగపిండిని రెండు చెంచాల నెయ్యితో కలిపి పేస్ట్ తయారు చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని మీ ముఖంపై అప్లై చేసి దాదాపు 30 నిమిషాలు అలాగే ఉంచండి. దీని తరువాత చేతులతో స్మూత్‌గా మసాజ్ చేసుకోవాలి. అరగంట ఆరిన తరువాత ముఖాన్ని శుభ్రమైన నీటితో కడగాలి. క్రమంగా మీ ముఖంలో యవ్వనపు కాంతి పెరుగుతుంది.

1 / 5

నెయ్యి ఉపయోగించి ఫేస్ ప్యాక్ తయారు చేయడం చాలా సులభం. దీనికి మన ఇంట్లో ఉండే పదార్థాలు చాలు. దీనికోసం ఒక గిన్నెలో 2 చెంచాల నెయ్యి, అర చెంచా తేనె కలుపుకోవాలి. ఈ పేస్ట్‌లో చిటికెడు పసుపు కలిపి, ముఖానికి అప్లై చేయండి. ఓ అరగంట బాగా ఆరనివ్వాలి ఆ తర్వాత ఫేస్ వాష్ చేయండి. నెయ్యి ఉపయోగించి ఫేస్ ప్యాక్ తయారు చేయడం చాలా సులభం. దీనికి మన ఇంట్లో ఉండే పదార్థాలు చాలు. దీనికోసం ఒక గిన్నెలో 2 చెంచాల నెయ్యి, అర చెంచా తేనె కలుపుకోవాలి. ఈ పేస్ట్‌లో చిటికెడు పసుపు కలిపి, ముఖానికి అప్లై చేయండి. ఓ అరగంట బాగా ఆరనివ్వాలి ఆ తర్వాత ఫేస్ వాష్ చేయండి.

2 / 5

మెరిసే, మచ్చలేని చర్మాన్ని పొందడానికి మీరు మీ ముఖానికి పాలతో నెయ్యిని కలిపి అప్లై చేసుకోవచ్చు. దీని కోసం అర టీస్పూన్ నెయ్యి, కొద్దిగా పచ్చి పాలు, 2 టీస్పూన్ల శనగపిండి కలిపి మందపాటి పేస్ట్‌ను తయారు చేసుకోవాలి. మీ ముఖం, మెడకు పూర్తిగా అప్లై చేసుకోవాలి. 15 నిమిషాలు అలాగే ఉంచండి. అది ఆరిన తర్వాత మసాజ్ చేసి చల్లటి నీటితో మీ ముఖాన్ని కడగాలి. మీ ముఖంలోని మచ్చలను తొలగించడానికి, ఈ ప్యాక్‌ను వారానికి 1-2 సార్లు అప్లై చేయండి. మెరిసే, మచ్చలేని చర్మాన్ని పొందడానికి మీరు మీ ముఖానికి పాలతో నెయ్యిని కలిపి అప్లై చేసుకోవచ్చు. దీని కోసం అర టీస్పూన్ నెయ్యి, కొద్దిగా పచ్చి పాలు, 2 టీస్పూన్ల శనగపిండి కలిపి మందపాటి పేస్ట్‌ను తయారు చేసుకోవాలి. మీ ముఖం, మెడకు పూర్తిగా అప్లై చేసుకోవాలి. 15 నిమిషాలు అలాగే ఉంచండి. అది ఆరిన తర్వాత మసాజ్ చేసి చల్లటి నీటితో మీ ముఖాన్ని కడగాలి. మీ ముఖంలోని మచ్చలను తొలగించడానికి, ఈ ప్యాక్‌ను వారానికి 1-2 సార్లు అప్లై చేయండి.

3 / 5

ముఖంలో ట్యాన్ పూర్తిగా తొలగించి మెరిసే చర్మాన్ని పొందడానికి, నెయ్యి, పసుపు కలిపి ఫేస్ ప్యాక్ తయారు చేసుకోవచ్చు. నెయ్యి, పసుపు కలిపిన మిశ్రమాన్ని ముఖానికి చక్కటి ప్యాక్‌లా అప్లై చేసుకోవాలి. దాదాపు 15 నిమిషాల పాటు పూర్తిగా ఆరనివ్వండి. తర్వాత చల్లటి నీటితో ముఖాన్ని కడగాలి. ముఖంలో ట్యాన్ పూర్తిగా తొలగించి మెరిసే చర్మాన్ని పొందడానికి, నెయ్యి, పసుపు కలిపి ఫేస్ ప్యాక్ తయారు చేసుకోవచ్చు. నెయ్యి, పసుపు కలిపిన మిశ్రమాన్ని ముఖానికి చక్కటి ప్యాక్‌లా అప్లై చేసుకోవాలి. దాదాపు 15 నిమిషాల పాటు పూర్తిగా ఆరనివ్వండి. తర్వాత చల్లటి నీటితో ముఖాన్ని కడగాలి.

4 / 5

ముఖం మీద మొటిమలు, నల్లటి వలయాలు ఉంటే.. ప్రతిరోజూ నెయ్యితో మీ ముఖాన్ని మసాజ్ చేయడం ప్రారంభించండి. నెయ్యి ఒక సహజ యాంటీఆక్సిడెంట్, ఇది చర్మ సమస్యలను మూలం నుండి తొలగిస్తుంది. కళ్ళ కింద నల్లటి వలయాలు, నల్లటి మచ్చలను తగ్గించడంలో సహాయపడుతుంది. నెయ్యితో తయారు చేసుకునే ఈ ఫేస్ ప్యాక్‌ను వారానికి రెండుసార్లు ఉపయోగించవచ్చు. ఈ ఫేస్ ప్యాక్ ను మీ ముఖం మీద ఉపయోగించేటప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రధానంగా ఈ సమయంలో మీ కళ్ల ప్రాంతంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలి. ముఖం మీద మొటిమలు, నల్లటి వలయాలు ఉంటే.. ప్రతిరోజూ నెయ్యితో మీ ముఖాన్ని మసాజ్ చేయడం ప్రారంభించండి. నెయ్యి ఒక సహజ యాంటీఆక్సిడెంట్, ఇది చర్మ సమస్యలను మూలం నుండి తొలగిస్తుంది. కళ్ళ కింద నల్లటి వలయాలు, నల్లటి మచ్చలను తగ్గించడంలో సహాయపడుతుంది. నెయ్యితో తయారు చేసుకునే ఈ ఫేస్ ప్యాక్‌ను వారానికి రెండుసార్లు ఉపయోగించవచ్చు. ఈ ఫేస్ ప్యాక్ ను మీ ముఖం మీద ఉపయోగించేటప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రధానంగా ఈ సమయంలో మీ కళ్ల ప్రాంతంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలి.

## ప్రొటీన్ బార్లు ఆరోగ్యానికి మంచివేనా..

# వీటి వల్ల కలిగే బెనిఫిట్స్.. సైడ్ ఎఫెక్ట్స్ గురించి తెలుసా?



ఒకప్పుడు కుటుంబ సభ్యులతో కలిసి, ప్రశాంతంగా భోజన బల్లపై కూర్చుని అల్పాహారాన్ని ఆస్వాదించే సంప్రదాయం ఉండేది. కానీ, నేటి జీవితంలో వేగం పెరగడంతో అల్పాహారం యొక్క నిర్వచనమే మారిపోయింది. ప్రస్తుతం చాలా మందికి ఉదయం ఈమెయిల్స్ చూస్తూనే ఓ టోస్ట్‌ను త్వరగా తినేయడం, లేదా ఒక చెంచా సీరియల్‌ను మింగేయడం మామూలైపోయింది. మరికొందరు అయితే, అల్పాహారాన్ని పూర్తిగా దాటవేస్తున్నారు. ప్రొటీన్ బార్లు ఆరోగ్యానికి మంచివేనా.. వీటి వల్ల కలిగే బెనిఫిట్స్.. సైడ్ ఎఫెక్ట్స్ గురించి తెలుసా?నేటి ఆధునిక జీవనశైలిలో ఉరుకుల పరుగుల మధ్య బ్రేక్‌ఫాస్ట్ త్వరగా ముగించడం సాధారణమైపోయింది. సమయంతో పరుగులు తీస్తున్న మనకు, ప్రొటీన్ బార్‌లు ఎంతో సౌకర్యవంతమైన ఎంపికగా మారాయి. మరి, ఇవి నిజంగా ఆరోగ్యకరమైనవేనా? ఇవి పోషకాహార లోపాలకు దారి తీయగలవా? నిపుణులు ఏమంటున్నారో తెలుసుకుందాం..

### ప్రొటీన్ బార్ల ప్రాబల్యం ఆరోగ్య ప్రదాతలా?

ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపే యువతలో ప్రొటీన్ బార్‌లు ఇప్పుడు ఒక ప్రముఖ అల్పాహార ఎంపికగా నిలుస్తున్నాయి. సౌకర్యవంతంగా ఉండటంలో వీటికి తిరుగులేదు. డ్రైవింగ్ చేస్తున్నప్పుడు, మెట్రోలో లేదా క్యాబ్‌లో వెళ్తున్నప్పుడు, ప్రొటీన్ బార్ తినడం సులభమైన ఎంపిక. దీనికి తోడు, "ఆరోగ్యకరమైనది" అనే భావనతో, అల్పాహారంగా 10-15 గ్రాముల ప్రొటీన్‌ను తీసుకున్నామనే సంతృప్తి లభిస్తుంది.

### ప్రొటీన్ బార్‌లు: అథ్లెట్ల నుంచి సామాన్యుల వరకు

గతంలో, ప్రొటీన్ బార్‌లు లేదా హై-ప్రొటీన్ స్నాక్ బార్‌లు అథ్లెట్లను లక్ష్యంగా చేసుకుని తయారు చేయబడ్డాయి. సుమారు 1980ల సమయంలో, ఇవి కండరాలను బలోపేతం చేయడానికి, ముఖ్యంగా వ్యాయామం తర్వాత, త్వరిత, సులభమైన ప్రొటీన్ బూస్ట్‌లను అందించాయి. కాలక్రమేణా, 20వ శతాబ్దం చివరలో, అవి విస్తృత ఫిట్‌నెస్ మార్కెట్‌లో స్థానం సంపాదించుకున్నాయి. పెరుగుతున్న ఫిట్‌నెస్ పోకడలు, సోషల్ మీడియా వాటి విస్తృత వినియోగానికి ప్రధాన కారణాలుగా నిలిచాయి. అయితే, ఉదయాన్నే భోజనం వండుకోవడానికి సమయం లేని నేటి తొందరపాటు జీవనశైలిలో, ఈ బార్‌లు ఆఫీసు బ్యాగుల్లోకి దూసుకుపోయాయి. కానీ, ప్రొటీన్ బార్‌లు మీ అల్పాహారాన్ని భర్తీ చేయగలవా? నిపుణులు దీన్ని 'ఘోరమైన ఆలోచన'గా పరిగణిస్తున్నారు. ప్రొటీన్ బార్‌లు, ప్రొటీన్ పౌడర్ల మాదిరిగానే, సప్లిమెంట్ (అనుబంధ ఆహారం) కేటగిరీ కిందకు వస్తాయి.

### ప్రొటీన్ బార్‌లను ఎంత మోతాదులో తీసుకోవాలి?

కొన్ని ప్రొటీన్ బార్‌లలో 10 గ్రాముల ప్రొటీన్ ఉంటుంది, అయితే 20 గ్రాముల ప్రొటీన్, 10 గ్రాముల ఫైబర్, చక్కెర లేని, మరియు జీర్ణ సమస్యలను కలిగించని స్వీటెనర్లు లేని బార్‌ను ఎంచుకోవాలని సిఫార్సు చేయబడింది. రోజుకు ఒకటి లేదా రెండు ప్రొటీన్ బార్‌లను అనుబంధంగా, రోజంతా సమతుల్య ఆహారంతో పాటు తీసుకోవడం ఆమోదయోగ్యంగా పరిగణించబడుతుంది.

**లాభాలు:**

క్రీడాకారులకు, ముఖ్యంగా వ్యాయామం ముందు, తరువాత తక్షణ ప్రొటీన్, శక్తి అవసరాలను తీర్చడానికి ప్రొటీన్ బార్‌లు సహాయపడతాయి. ఇవి కండరాల పెరుగుదల, మరమ్మతుకు మద్దతు ఇస్తాయి. త్వరిత పోషకాహార అవసరాలకు ఇవి మంచి ఎంపిక కాగలవు. ప్రొటీన్ బార్‌లు రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను నిర్వహించడానికి, సంతృప్తికరమైన అనుభూతిని అందించడానికి సహాయపడతాయి. విటమిన్లు, ఖనిజాలు కలిపిన ఫోర్టిఫైడ్ ప్రొటీన్ బార్‌లలో అదనపు ప్రయోజనాలు ఉంటాయి.

**నష్టాలు:**

ప్రొటీన్ బార్‌లలో తరచుగా అధిక కొవ్వు, చక్కెర, కృత్రిమ స్వీటెనర్లు ఉంటాయి. ఇవి అధికంగా ప్రాసెస్ చేయబడినవి. ఇవి పూర్తిగా సమతుల్యమైన భోజనం కాదు, దీర్ఘకాలికంగా భోజన ప్రత్యామ్నాయంగా ఉపయోగించకూడదు. అధిక ప్రొటీన్ తీసుకోవడం వల్ల కండరాలు ఎక్కువగా అభివృద్ధి చెందవు. బదులుగా, ఇది కాలేయం, మూత్రపిండాలపై ఒత్తిడిని కలిగించవచ్చు, నిర్జలీకరణ ప్రమాదాన్ని పెంచుతుంది. పిల్లలకు వీటిని రికమెండ్ చేయరు.

## భారత్‌కు కొత్త సవాల్.. పిల్లల్లో చాపకింద నీరులా ఆ వ్యాధి.. నగరాల్లోని చిన్నారులపైనే పంజా

ప్రపంచవ్యాప్తంగా దాదాపు 1.2 మిలియన్ల మంది (0-19 ఏళ్లలోపు) టైప్ 1 మధుమేహంతో సతమతమవుతుండగా, ఇందులో భారత్ వాటా గణనీయంగా ఉంది. దేశంలో ఈ పరిస్థితి ఆందోళనకరంగా మారుతోంది. చిన్నపిల్లల్లో టైప్ 1 మధుమేహం కేసుల సంఖ్య పెరుగుతున్నప్పటికీ, దీనిపై అవగాహన, అందుబాటులో ఉన్న వనరులు ఇప్పటికీ పరిమితంగానే ఉన్నాయి. టైప్ 1 మధుమేహం అనేది ఒక స్వయం ప్రతిరక్షక వ్యాధి. దీనిలో ప్యాంక్రియాస్ చాలా తక్కువ లేదా అసలు ఇన్సులిన్‌ను ఉత్పత్తి చేయదు. ఇది టైప్ 2 మధుమేహంలా జీవనశైలి కారకాలతో ముడిపడి ఉండదు. తరచుగా పిల్లలు, టీనేజర్స్‌లో ఇది బయటపడుతుంది. అంతర్జాతీయ డయాబెటిస్ ఫెడరేషన్ (ఐడీఎఫ్) ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా 0-19 సంవత్సరాల వయస్సు గల దాదాపు 1.2 మిలియన్ల మంది దీని బారిన పడ్డారు. ఇందులో భారతదేశం గణనీయమైన వాటాను కలిగి ఉంది. భారతదేశంలో సుమారు లక్ష మందికి పైగా పిల్లలు టైప్ 1 మధుమేహంతో జీవిస్తున్నారు. పట్టణ ప్రాంతాల్లో దీని ప్రాబల్యం గ్రామీణ ప్రాంతాల కంటే పట్టణాల్లో ఎక్కువగా ఉన్నట్లు అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఉదాహరణకు, హర్యానాలోని కర్నాల్‌లో, పట్టణ ప్రాంతాల్లో ప్రతి లక్ష మందికి 26.6 మందికి ఈ వ్యాధి ఉండగా, గ్రామీణ ప్రాంతాల్లో ఇది 4.27 మందిగా ఉంది.

### లక్షణాలు ఇలా ఉంటున్నాయి..

ముంబైకి చెందిన 16 ఏళ్ల విద్యార్థి ఆరవ్ మెహతా మాట్లాడుతూ, టైప్ 1 మధుమేహంతో జీవించడం అనేది ఎప్పుడూ సిద్ధంగా ఉండటమే అని తెలిపారు. "నా ఫోన్ మాదిరిగానే నా ఇన్సులిన్ కిట్‌ను కూడా ఎప్పుడూ నా వెంట తీసుకెళ్తాను. ఇది నా జీవితంలో ఒక భాగమైపోయింది" అని ఆరవ్ పేర్కొన్నారు. అహ్మదాబాద్‌లోని బీజే మెడికల్ కాలేజ్ అధ్యయనం ప్రకారం, టైప్ 1 మధుమేహం ఉన్న పిల్లల్లో 81.4% కేసులలో అధిక మూత్రవిసర్జన (పాలియూరియా), అధిక దాహం (పాలిడిప్సియా) లక్షణాలు కనిపించాయి. "టైప్ 1 మధుమేహం యొక్క ప్రారంభ నిర్ధారణ ప్రాణాలను కాపాడుతుంది. వివరించలేని బరువు తగ్గడం లేదా అధిక దాహం వంటి సంకేతాలను తల్లిదండ్రులు ఎప్పుడూ విస్మరించకూడదు" అని డయాబెటాలజిస్ట్ డాక్టర్ సమీర్ మల్హోత్రా అన్నారు.



### చికిత్స, క్యూర్ ఎలా ఉంటుంది..

ప్రతిరోజూ అనేక ఇంజెక్షన్లు తీసుకోవడం లేదా ఇన్సులిన్ పంపులను ఉపయోగించడం. సరైన స్థాయిలను నిర్వహించడానికి క్రమం తప్పకుండా రక్తంలో చక్కెర స్థాయిలను తనిఖీ చేసుకోవడం. కార్బోహైడ్రేట్లు నియంత్రించబడిన సమతుల్య భోజనం తీసుకోవడం. ఇన్సులిన్ సున్నితత్వాన్ని మెరుగుపరచడానికి క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వంటివి చేయాలి.

### భారత్ ఎదుర్కొంటున్న సవాళ్లు

పిల్లలకు మధుమేహం వస్తుందని చాలా మందికి తెలియదు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో, ఇన్సులిన్, పర్యవేక్షణ పరికరాలు, శిక్షణ పొందిన ఆరోగ్య నిపుణుల అందుబాటు సరిగా లేదు. జీవితకాల ఇన్సులిన్ థెరపీ, పర్యవేక్షణ ఖర్చు చాలా కుటుంబాలకు భరించలేని భారంగా మారుతోంది. పిల్లలు సామాజిక వివక్షను ఎదుర్కొని, భావోద్వేగ, మానసిక ఒత్తిడికి లోనయ్యే అవకాశం ఉంది.

పరిష్కార మార్గాలు

టైప్ 1 మధుమేహం లక్షణాలు, దానిని ఎలా నిర్వహించాలో ప్రజలకు అర్థం చేసుకోవడానికి అవగాహన ప్రచారాలు సహాయపడతాయి. దేశవ్యాప్తంగా ఆరోగ్య సేవలను మెరుగుపరచాలి, తద్వారా ఇన్సులిన్, రక్తంలో చక్కెర పర్యవేక్షణ సాధనాలు సులభంగా అందుబాటులో ఉంటాయి. పిల్లలలో మధుమేహాన్ని త్వరగా గుర్తించి, చికిత్స చేయడానికి వైద్యులు, ఆరోగ్య కార్యకర్తలకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలి. కుటుంబాలకు అవసరమైన సహాయం లభించేలా చూసుకోవడానికి జాతీయ ఆరోగ్య కార్యక్రమాలలో టైప్ 1 మధుమేహాన్ని చేర్చాలని నిపుణులు సూచిస్తున్నారు.

# విటమిన్ బి 12 లోపంతో బాధపడుతున్నారా ఈ ఒక్క వస్తువును పెరుగుతో కలిపి తినండి..



మన ఆరోగ్యానికి విటమిన్లు, మినరల్స్ అవసరం తప్పనిసరి. విటమిన్ల లోపం కారణంగా తీవ్ర అనారోగ్యాల బారినపడాల్సి వస్తుంది. శరీరానికి అత్యంత అవసరమైన సూక్ష్మ పోషకాల్లో విటమిన్ బి12 ఒకటి. విటమిన్ బి 12 మన శరీరానికి చాలా ముఖ్యమైనది. ఇది నీటిలో కరిగే విటమిన్. రక్తహీనత నుంచి మతిమరుపు వరకు.. నరాల బలహీనత నుంచి డిప్రెషన్ వరకు ఎన్నో రకాలుగా ఇది మనల్ని ప్రభావితం చేస్తుంది. మన శరీరంలో విటమిన్ బి 12 తగినంత లేకపోతే అనేక సమస్యలు ఎదుర్కొవాల్సి వస్తుంది. ముఖ్యంగా అరికాళ్లు, అరచేతుల తిమ్మిర్లు ఎక్కువగా వస్తుంటాయి. అయితే, దీనిని భర్తీ చేసేందుకు తగిన ఆహారాన్ని తీసుకోవచ్చు. అయితే దీన్ని పెంచుకోవడానికి ఆహారంలో ఏయే అంశాలు చేర్చుకోవాలో చాలా మందికి తెలియదు. కాబట్టి, అందుకు అవసరమైన ఆహారాలేంటో తప్పనిసరిగా తెలుసుకోవాల్సి ఉంటుంది. పెరుగులో కొంత మొత్తంలో విటమిన్ బి 12 ఉంటుంది. కానీ మీరు దానికి పోషక ఈస్ట్ జోడించినప్పుడు, ఇందులోని బి 12 మరింత ఎక్కువ అవుతుంది. ముఖ్యంగా శాకాహారులకు ఇది ఎంతో మేలు చేస్తుంది. పోషక ఈస్ట్ అనేది ప్రత్యేక ఆహార-గ్రేడ్ ఈస్ట్ నుండి తయారైన పసుపురంగు పొడి. దీనికి కృత్రిమంగా విటమిన్ బి12 కలుపుతారు. ఇది జున్ను వలె రుచిగా ఉంటుంది. మరియు మార్కెట్లో సులభంగా లభిస్తుంది. మీరు 1 కప్పు పెరుగులో 1 టీస్పూన్ పోషక ఈస్ట్ తీసుకోవచ్చు. దీన్ని బ్రేక్ ఫాస్ట్ లేదా లంచ్ తో తీసుకోవచ్చు. రుచిని పెంచడానికి మీరు కొద్దిగా నల్ల ఉప్పు లేదా కాల్చిన జీలకర్రను జోడించవచ్చు. రోజూ పెరుగులో 1-2 టీస్పూన్ల న్యూట్రీషియస్ ఈస్ట్ కలిపి తీసుకుంటే సరిపోతుంది. ఇది మీ రోజువారీ విటమిన్ బి 12 అవసరాన్ని చాలావరకు నెరవేరుస్తుంది.

**బహిరంగంగా ధూమపానం చేస్తే రూ.13,000 ఫైన్ కట్టాల్సిందే...!**

మేకప్ లేకుండా చూసుడు కష్టమే..! ఎయిర్‌పోర్టులో మహిళకు వింత అనుభవం

అలాంటి మెసేజ్‌లతో జర భద్రం..! హైదరాబాద్ జలమండలి అలెర్ట్..

అమెరికా స్పెల్లింగ్ బీ పోటీల్లో భారత సంతతి బాలుడి ఘన విజయం..

అయితే, ఇది ప్రత్యేకించి మీరు మాంసం, చేపలు తినకపోతే. ఈ మిశ్రమం విటమిన్ బి 12 లోపాన్ని తొలగిస్తుంది. ఇది అలసట, బలహీనత మరియు మతిమరుపు వంటి సమస్యలను తగ్గిస్తుంది. పెరుగు ప్రోబయోటిక్ కాబట్టి ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. మీకు ఈస్ట్ అలెర్జీ ఉంటే లేదా మీరు ఏదైనా ప్రత్యేక మందులు తీసుకుంటుంటే, వైద్యుడిని అడిగిన తర్వాత మాత్రమే తీసుకోండి. పెరుగులో లాక్టోస్ ఉంటుంది, కాబట్టి లాక్టోస్ అసహనం ఉన్నవారు జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రతిరోజూ పెరుగు మరియు పోషక విలువలు తీసుకోవడం ద్వారా, మీ శరీరంలో విటమిన్ బి 12 స్థాయి క్రమంగా మెరుగుపడుతుంది. శాకాహారులు బి 12 పొందడానికి ఇది సరళమైన, చౌకైన మరియు ప్రభావవంతమైన మార్గం.

## ఉలవలు తింటే ఇన్ని లాభాలా..?

# ఈ అనారోగ్యాలన్నీ పరార్..!



ఉలవలు జీర్ణ ప్రక్రియను మెరుగుచేస్తాయి. మలబద్ధకం, గ్యాస్ వంటి జీర్ణవ్యవస్థ సమస్యలను నివరిస్తుంది. కిడ్నీల్లో రాళ్ల సమస్యతో బాధపడేవారికి ఉలవలు ఎంతో బాగా ఉపయోగపడతాయి. బరువు తగ్గాలనుకునే వారికి చక్కటి ఔషదంలా ఉపయోగపడతాయి. కఫం సమస్యలు కూడా రావు.దగ్గు, జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది. ఉలవలు ఆకలిని పెంచుతాయి. పిల్లలకు ఉలవులు పెడితే మంచిది. ఉలవలు ఎంతో ఆరోగ్యకరం. వీటిని క్రమంగా తీసుకోవటం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలుంటాయి. ఉలవల్లో ప్రోటీన్లు, ఐరన్, క్యాల్షియం, ఫాస్ఫరస్, ఫైబర్ అధికంగా ఉంటాయి. వీటిని తీసుకోవటం వల్ల పోషకాహార లోపం సమస్యను అధిగమించవచ్చు. శరీరంలోని చక్కెర స్థాయిలను తగ్గించడంలో ఉలవలు ఎంతో మేలు చేస్తాయి. ఇవి డయాబెటిస్‌ను నియంత్రణలో ఉంచుతాయి. ఉలవలు తీసుకోవడం వల్ల అధిక ఫైబర్ కంటెంట్ లభిస్తుంది. ఫలితంగా మలబద్ధకం, గ్యాస్ వంటి సమస్యల నుంచి ఉపశమనం దొరుకుతుంది. మన ఆరోగ్యానికి అవసరమైన అనేక పోషకాలు ఉలవలలో పుష్కలంగా ఉంటాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. వీటిలో ఫైబర్ ప్రొటీన్లు, కార్బోహైడ్రేట్లు, కాల్షియం, ఐరన్, పాస్ఫరస్, జింక్, యాంటీఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉన్నాయి. దీనిలో యాంటీ-అడిపోజెనిక్, యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ-హైపర్గ్లైసీమిక్, యాంటీ-హైపర్ కొలెస్ట్రాలెమిక్ లక్షణాలు ఉన్నాయి. చలికాలంలో ఉలువలు తీసుకుంటే%ూ% శ్వాస సమస్యలు తగ్గుతాయి. కఫం సమస్యలు కూడా రావు.దగ్గు, జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది. ఉలవలు ఆకలిని పెంచుతాయి. పిల్లలకు ఉలవులు పెడితే మంచిది. ఉలువలను డైట్ లో చేర్చుకోవటం వల్ల మూత్రాశయ సమస్యలు తగ్గుతాయి. నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఉలవల్లో కాల్షియం ఎక్కువగా ఉంటుంది. వీటిని డైట్ లో చేర్చుకోవటం వల్ల ఎముకలు బలంగా తయారవుతాయి. ఉలవలు జీర్ణ ప్రక్రియను మెరుగుచేస్తాయి. మలబద్ధకం, గ్యాస్ వంటి జీర్ణవ్యవస్థ సమస్యలను నివరిస్తుంది. కిడ్నీల్లో రాళ్ల సమస్యతో బాధపడేవారికి ఉలవలు ఎంతో బాగా ఉపయోగపడతాయి. బరువు తగ్గాలనుకునే వారికి చక్కటి ఔషదంలా ఉపయోగపడతాయి.

## ఈ రెండు అలవాట్లతో

# శరీరం షెడ్డుకే.. మానకపోతే మరణమే..



సిగరెట్ పొగ అయినా, గుట్కా వ్యసనం అయినా.. ప్రతి రకమైన పొగాకు శరీరానికి విషం కంటే తక్కువేం కాదు.. కానీ ధూమపానం మరింత ప్రమాదకరమా లేదా పొగలేని పొగాకు నమలడం కొంత బెటరేమో.. అనే ప్రశ్న చాలా మంది ప్రజల మనస్సులో తలెత్తుతుంటుంది.. అయితే.. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. రెండు అలవాట్లు ప్రాణాంతకమే.. గరెట్ పొగ అయినా, గుట్కా వ్యసనం అయినా.. ప్రతి రకమైన పొగాకు శరీరానికి విషం కంటే తక్కువేం కాదు.. కానీ ధూమపానం మరింత ప్రమాదకరమా లేదా పొగలేని పొగాకు నమలడం కొంత బెటరేమో.. అనే ప్రశ్న చాలా మంది ప్రజల మనస్సులో తలెత్తుతుంటుంది.. అయితే.. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. రెండు అలవాట్లు ప్రాణాంతకమే.. కానీ వాటి ప్రమాదాలు శరీరానికి వివిధ మార్గాల్లో హాని కలిగిస్తాయి. వివిధ రూపాల్లో దొరుకుతున్న పొగాకు.. శరీరాన్ని ఎలా అనారోగ్యానికి గురి చేస్తుంది..? నిపుణులు ఏం చెబుతున్నారో తెలుసుకుందాం.. ప్రపంచవ్యాప్తంగా నేడు (మే 31) ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని (%ఔశీతీశ్రీ్స చీశీ-ుశీఋaషషశీ ఋaవ%) జరుపుకుంటున్నారు. దీని ద్వారా పొగాకు వల్ల కలిగే నష్టాల గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తారు. పొగాకు ఆరోగ్యానికి ఎలా ప్రమాదకరం.. అనేది ఈ కథనంలో తెలుసుకోండి.. సిగరెట్లు, బీడీలు, హుక్కా వంటి పొగాకు ఉత్పత్తులలో ఉండే పొగ ఊపిరితిత్తులకు ప్రత్యక్ష నష్టం కలిగిస్తుంది. ఇందులో ఉండే టార్, నికోటిన్ కార్బన్ మోనాక్సైడ్ వంటి విషపూరిత అంశాలు ఊపిరితిత్తుల క్యాన్సర్‌కు మాత్రమే కాకుండా గుండె జబ్బులు, స్ట్రోక్, వంటి ప్రాణాంతక వ్యాధులకు కూడా కారణమవుతాయి. పొగాకు పొగలో 7,000 కంటే ఎక్కువ రసాయనాలు ఉంటాయి.. వాటిలో చాలా విషపూరితమైనవి.. కనీసం 70 క్యాన్సర్‌కు కారణమవుతాయి.

**పొగాకు పొగ శరీరాన్ని ఎలా ప్రభావితం చేస్తుంది?**

పొగాకు పొగలో ఉండే తారు ఊపిరితిత్తుల పొరను దెబ్బతీస్తుందని, దీని కారణంగా శ్లేష్మం.. ధూళి బయటకు రాలేవని.. ఇన్ఫెక్షన్ ప్రమాదం పెరుగుతుందని ఆంకాలజిస్ట్ డాక్టర్ డాక్టర్ పునీత్ గుప్తా వివరించారు. గుట్కా, పాన్ మసాలా, ఖైనీ వంటి పొగాకు ఉత్పత్తులను నమలడం వల్ల నోరు, నాలుక, గొంతు క్యాన్సర్ వస్తుంది. వాటిలో ఉండే నైట్రోసమైన్‌లు %-% పాలీసైక్లిక్ ఆరోమాటిక్ హైడ్రోకార్బన్‌లు వంటి క్యాన్సర్ కారక అంశాలు ను దెబ్బతీయడం ద్వారా కణాలలో ఉత్పరివర్తనాలకు కారణమవుతాయి. భారతదేశంలో దాదాపు 90 శాతం నోటి క్యాన్సర్ కేసులు పొగలేని పొగాకు వల్ల సంభవిస్తున్నాయి. దీనితో పాటు, ఇది అన్నవాహిక, గొంతు, క్లోమ క్యాన్సర్‌కు కూడా ప్రధాన కారణం.

**సెకండ్‌హ్యాండ్ పొగ కుటుంబ సభ్యులకు ప్రమాదం**

సెకండ్ హ్యాండ్ పొగ అంటే పొగాకును పీల్చడం ద్వారా వచ్చే పొగను ఇతరులు పీల్చడం. దీనిని పాసివ్ స్మోకింగ్ అని కూడా అంటారు. ధూమపానం.. ధూమపానం చేసేవారిని మాత్రమే కాకుండా అతని చుట్టూ ఉన్నవారిని కూడా ప్రమాదంలో పడేస్తుంది. ఇంట్లో వృద్ధులు, పిల్లలు, గర్భిణీ స్త్రీలలో సెకండ్‌హ్యాండ్ పొగ క్యాన్సర్, ఉబ్బసం, ఊపిరితిత్తుల వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతుంది.

**పొగాకు ధూమపానం వల్ల కలిగే ప్రమాదాలు ఏమిటి (ఉదా: బీడీ, సిగరెట్, హుక్కా, సిగార్)..**

ఊపిరితిత్తుల క్యాన్సర్ (90% కేసులు)

క్రానిక్ బ్రోన్కైటిస్, ఎంఫిసెమా, జ్వూణ

గుండె జబ్బులు (గుండెపోటు, స్ట్రోక్)

సెకండ్‌హ్యాండ్ పొగ ఇతరులకు కూడా హాని కలిగిస్తుంది.

పొగ శరీరంలోని దాదాపు ప్రతి భాగాన్ని ప్రభావితం చేస్తుంది.

ఎవరికి ఎక్కువ ప్రమాదకరం?

నిపుణుల అభిప్రాయం ప్రకారం.. సిగరెట్ తాగడం.. పొగాకు నమలడం.. రెండు రూపాలు సమానంగా ప్రాణాంతకం. ఒకే తేడా ఏమిటంటే ధూమపానం ప్రభావాలు మొత్తం శరీరంపై త్వరగా కనిపిస్తాయి.. అయితే పొగలేని పొగాకు నోరు %-% గొంతు నుండి ప్రారంభించి శరీరాన్ని నెమ్మదిగా నాశనం చేస్తుంది. పొగాకు ఏ రూపంలో వినియోగించినా, అది గుండె, ఊపిరితిత్తులు.. శరీరంలోని ప్రతి కణాన్ని ప్రభావితం చేస్తుంది. దానిని వదిలివేయడమే ఉత్తమ పరిష్కారమని నిపుణులు చెబుతున్నారు.

# రూ.500 నోటు అసలుదా? నకిలీదా?

# ఈ 3 సీక్రెట్ ఫీచర్లతో క్షణాల్లో గుర్తించండి!



ఎవరైనా రూ.500 నోటు ఇచ్చినప్పుడు తొందరపడి జేబులో పెట్టుకోకుండా కొన్ని సెకన్లు నోటును పరిశీలించడం మంచిది. ముఖ్యంగా గాంధీజీ కళ్లద్దాల వద్ద RBI, శాలువా మడతల వద్ద భారత్/INDIA, ఎడమవైపు RBI500INDIA వంటి మైక్రో టెక్స్ట్‌లను చెక్ చేయవచ్చు. అయితే ఒక్క. మార్కెట్‌లో నగదు లావాదేవీలు చేసే సమయంలో నకిలీ నోట్ల విషయంలో అప్రమత్తంగా ఉండటం చాలా ముఖ్యం. ముఖ్యంగా ఎక్కువగా చలామణిలో ఉండే రూ.500 నోట్ల విషయంలో మరింత జాగ్రత్త అవసరం. నకిలీ నోట్లను గుర్తించేందుకు భారతీయ రిజర్వ్ బ్యాంక్ సూచించిన కొన్ని భద్రతా లక్షణాలను పరిశీలించడం ద్వారా అసలు నోటును గుర్తించవచ్చు. రూ.500 నోటుపై ఉండే కొన్ని సూక్ష్మ అక్షరాలు సాధారణంగా కంటికి వెంటనే కనిపించవు. అయితే వాటిని జాగ్రత్తగా పరిశీలిస్తే నోటు అసలుదా, నకిలీదా అనే విషయాన్ని అంచనా వేయడానికి ఉపయోగపడతాయి.

రూ.500 నోటులో ఈ 3 విషయాలు తప్పక చెక్ చేయండి

### 1. గాంధీజీ శాలువాపై 'భారత',

రూ.500 అసలు నోటులో మహాత్మా గాంధీ చిత్రానికి సంబంధించిన శాలువా మడతల వద్ద చాలా చిన్న అక్షరాల్లో 'భారత', అని ముద్రించి ఉంటుంది. ఈ మైక్రో లెటరింగ్‌ను నిశితంగా పరిశీలిస్తే కనిపిస్తుంది.

### 2. గాంధీజీ కళ్లద్దాలపై

నోటులోని మరో ముఖ్యమైన భద్రతా లక్షణం మహాత్మా గాంధీ కళ్లద్దాల ఫ్రేమ్ వద్ద ఉంటుంది. జాగ్రత్తగా పరిశీలిస్తే అక్కడ చాలా చిన్న అక్షరాల్లో అని కనిపిస్తుంది.

### 3. ఎడమ వైపున »RBI 500 INDIAµ

నోటుకు ఎడమ వైపున కూడా మైక్రో టెక్స్ట్ ఉంటుంది. అందులో 'RBI500INDIAµ అనే అక్షరాలు కనిపిస్తాయి. నోటును జాగ్రత్తగా పరిశీలించడం ద్వారా ఈ వివరాలను గుర్తించవచ్చు.

### నోటును తీసుకునేటప్పుడు అప్రమత్తంగా ఉండండి:

ఎవరైనా రూ.500 నోటు ఇచ్చినప్పుడు తొందరపడి జేబులో పెట్టుకోకుండా కొన్ని సెకన్లు నోటును పరిశీలించడం మంచిది. ముఖ్యంగా గాంధీజీ కళ్లద్దాల వద్ద RBI, శాలువా మడతల వద్ద భారత్/INDIA, ఎడమవైపు RBI500INDIA వంటి మైక్రో టెక్స్ట్‌లను చెక్ చేయవచ్చు. అయితే ఒక్క లక్షణాన్ని చూసి మాత్రమే నోటు అసలుదని తేల్చకుండా, నోటులోని ఇతర భద్రతా లక్షణాలను కూడా పరిశీలించడం మంచిది.

### MANI యాప్‌తో నోటును గుర్తించవచ్చా?

నోటు విలువను గుర్తించడంలో సహాయపడేందుకు RBI MANI (Mobile Aided Note Identifier) యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ యాప్ Android, iOS ప్లాట్‌ఫారమ్‌లలో అందుబాటులో ఉంది. ఫోన్ కెమెరాతో నోటును స్కాన్ చేస్తే దాని విలువను గుర్తించడంలో యాప్ సహాయపడుతుంది. ముఖ్యంగా ఈ యాప్‌కు ఇంటర్నెట్ కనెక్షన్ అవసరం లేకుండానే పనిచేసే సామర్థ్యం ఉందని తెలుస్తోంది. పాతగా, ముడతలు పడిన లేదా కొంత మురికిగా ఉన్న నోట్లను కూడా గుర్తించగలదని తెలిపింది.

### నకిలీ నోట్ల విషయంలో జాగ్రత్తే ముఖ్యం

రోజువారీ కొనుగోళ్లు, నగదు లావాదేవీల సమయంలో నకిలీ నోటు చేతికి వస్తే ఆర్థికంగా నష్టపోయే అవకాశం ఉంటుంది. అందుకే రూ.500 నోటు తీసుకునే సమయంలో కొన్ని సెకన్లు వెచ్చించి దాని భద్రతా లక్షణాలను పరిశీలించడం మంచిది.

ముఖ్యంగా గుర్తుంచుకోవాల్సినవి:

శాలువా మడతల్లో భారత / INDIA

గాంధీజీ కళ్లద్దాలపై RBI

ఎడమ వైపున RBI500INDIA

ఈ వివరాలను పరిశీలించడం ద్వారా నోటు విషయంలో మరింత అప్రమత్తంగా ఉండవచ్చు.

# ఈ మూడు పనులు చేయకపోతే పీఎం కిసాన్ డబ్బులు కట్ కేంద్రం నుంచి మరో అప్డేట్ వెంటనే చేస్కోండి



పీఎం కిసాన్ పొందాలంటే దరఖాస్తు చేసుకుంటే సరిపోతుందని చాలామంది రైతులు అనుకుంటూ ఉంటారు. కానీ తర్వాత ఎలాంటి ప్రక్రియలు పూర్తి చేయాలనేది చాలామందికి తెలియక ఇబ్బంది పడుతుంటారు. ఈ మూడు పనులు చేయకపోతే పీఎం కిసాన్ నగదు నిలిచిపోయే అవకాశం ఉంటుంది. అవేంటంటే..కేంద్ర ప్రభుత్వం రైతులకు అండగా నిలిచేందుకు పీఎం కిసాన్ పథకాన్ని అమలు చేస్తున్న విషయం తెలిసిందే. ఎప్పటినుంచో ఈ స్కీమ్ అమలు చేస్తోండగా.. దేశంలో కోట్లాది మంది రైతులు లబ్ది పొందుతున్నారు. ఈ పథకం ద్వారా కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రతీ ఏడాది రూ.6 వేల ఆర్థిక సాయం పొందవచ్చు. వీటిని మూడు విడతలుగా రూ.2 వేల చొప్పున రైతుల బ్యాంక్ ఖాతాల్లో జమ చేస్తోంది. ఒక ఆర్థిక సంవత్సరంలో నాలుగు నెలలకు ఒకసారి వీటిని అందిస్తారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి 23వ విడతను ఈ ఏడాది జూన్‌లో ప్రధాని మోదీ విడుదల చేశారు. దీంతో 24వ విడత డబ్బులు ఎప్పుడు పడతాయనే దానిపై రైతుల్లో ఆసక్తి నెలకొంది. జూన్‌లో 23వ విడత నగదు విడుదల కావడంతో.. నాలుగు నెలల తర్వాత అక్టోబర్ వస్తుంది. దీంతో అక్టోబర్‌లో 24వ విడత నగదును కేంద్రం అందించే అవకాశముందని తెలుస్తోంది. అయితే ఈ సాయం పొందాలంటే రైతులు తప్పనిసరిగా కొన్ని పనులను పూర్తి చేయాల్సి ఉంటుంది. కేవలం పీఎం కిసాన్‌లో దరఖాస్తు చేసుకుంటే సరిపోతుందని చాలామంది అనుకుంటారు. అది పొరపాటు. దరఖాస్తు చేసుకున్న తర్వాత వాయిదాలను పొందాలంటే అవసరమైన కొన్ని ప్రక్రియలను పూర్తి చేయాల్సి ఉంటుంది. పీఎం కిసాన్ వెబ్‌సైట్లో కేవైసీ ప్రక్రియ పూర్తి చేయడం, బ్యాంక్ అకౌంట్‌తో ఆధార్ అనుసంధానమై ఉండటం, భూమి రికార్డులు కరెక్ట్‌గా ఉండటం లాంటివి చూసుకోవాలి. ఈ మూడు కరెక్ట్‌గా లేకపోతే డబ్బులు నిలిచిపోవచ్చు. లేదా నగదు పొందటంలో జాప్యం జరగవచ్చు. రైతు భూమి సమాచారం పీఎం కిసాన్ రికార్డుల్లో నమోదై ధృవీకరించబడి ఉండాలి. అలాగే భూమి రికార్డులు అప్డేట్ అయి ఉండాలి. భూమి సమాచారం అసంపూర్తిగా ఉన్నా, వివరాలు తప్పుగా ఉన్నా నగదు అందదు. ఇక డీబీటీ ప్రక్రియ ద్వారా నగదు మీ అకౌంట్లో పడాలంటే బ్యాంక్ అకౌంట్‌తో ఆధార్ అనుసంధానమై ఉండాలి. దీంతో బ్యాంక్‌కు వెళ్లి మీ బ్యాంక్ అకౌంట్ లింక్ అయిందో లేదో తెలుసుకోవాలి. ఇక పీఎం కిసాన్ వెబ్ సైట్లోకి వెళ్లి ఈకేవైసీ పూర్తి చేసుకోవాలి. కామన్ సర్వీస్ సెంటర్లు, మీ సేవా కేంద్రాల ద్వారా కూడా దీనిని పూర్తి చేయవచ్చు. మీ ఆధార్ మొబైల్ నెంబర్‌కు వచ్చే ఓటీపీని ఎంటర్ చేస్తే కేవైసీ పూర్తవుతుంది. ఇటీవల పార్లమెంట్‌కు కేంద్రం సమర్పించిన వివరాల ప్రకారం.. భూ రికార్డులు సరిగ్గా లేని 16,52,379 మంది లబ్ధిదారులకు, ఆధార్-బ్యాంక్ అకౌంట్ లింక్ కాని 23,53,748 మందికి, ఇ-కెవైసి పూర్తి చేయని 32,94,609 మందికి చెల్లింపులు నిలిచిపోయినట్లు స్పష్టం చేసింది.

# యూపీఐ ద్వారా డబ్బులు పంపిస్తున్నారా..? ఈ రెండు తప్పులు చేస్తే భారీగా లాస్ అవుతారు ఆర్బీఐ బిగ్ అనౌన్స్‌మెంట్











యూపీఐ వచ్చిన తర్వాత డిజిటల్ పేమెంట్లు రికార్డ్ స్థాయిలో జరుగుతున్నాయి. గతంలో ఆన్‌లైన్ ట్రాన్సాక్షన్లు ఇంటర్నెట్, మొబైల్ బ్యాంకింగ్ ద్వారా జరిగేవి. కానీ యూపీఐ వచ్చాక చిన్న దుకాణం నుంచి పెద్ద దుకాణం వరకు ప్రతీ చోట స్కానర్లు కనిపిస్తున్నాయి. దీంతో సులువుగా నగదు బదిలీలు జరుగుతున్నాయి.

ప్రస్తుత కాలంలో ప్రతీఒక్కరి చేతుల్లో మొబైల్ అనేది తప్పనిసరిగా ఉంటుంది. ఎక్కువమంది స్మార్ట్ ఫోన్లు వినియోగిస్తున్నారు. దీంతో ఏ పని అయినా సలువుగా జరిగిపోతుంది. అదే విధంగా బ్యాంకింగ్ ట్రాన్సాక్షన్లు కూడా సెకన్లలోనే పూర్తవుతున్నాయి. ఒక వ్యక్తి నుంచి డబ్బులు అందుకోవాలన్నా లేదా పంపించాలన్నా పని సులువుగా మారింది. కేవలం వారి మొబైల్ నెంబర్ లేదా యూపీఐ ఐడీ, బ్యాంక్ వివరాల ద్వారా సెకన్లలోనే డబ్బులు పంపించవచ్చు.

**1 / 5**

డిజిటల్ విధానంతో పాటు డబ్బులు పంపించేందుకు యూపీఐ, నెఫ్ట్, ఆర్టీజీఎస్, ఐఎంపీఎస్ లాంటి విధానాలు ప్రస్తుతం అందుబాటులో ఉన్నాయి. ఆర్బీఐ ఆదేశాల ప్రకారం ఇవన్నీ నడుస్తూ ఉంటాయి. ఆర్బీఐ వీటిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉంటుందని చెప్పవచ్చు. రూల్స్‌లో మార్పులు చేయడం, కొత్త నిబంధనలు తీసుకురావడం వంటివి ఆర్బీఐ చేస్తూ ఉంటుంది.

**2 / 5**

అయితే డిజిటల్ విధానంలో పేమెంట్స్ చేసేటప్పుడు కొన్నిసార్లు పొరపాట్లు చేస్తూ ఉంటాం. దీని వల్ల డబ్బులను కోల్పోయే ప్రమాదముంటుంది. కొన్నిసార్లు డబ్బులు తిరిగి రాకపోవచ్చు. దీంతో డిజిటల్ పేమెంట్లపై ఆర్బీఐ బ్యాంకింగ్ ఖాతాదారులకు కీలక సూచనలు చేసింది. ప్రతి డిజిటల్ పేమెంట్ చేసే ముందు ఈ రెండు విషయాలను తప్పనిసరిగా తనిఖీ చేయాలని సూచించింది.

**3 / 5**

మీరు ఎవరికి అయితే డబ్బులు పంపించాలనుకుంటున్నారో.. ఆ వ్యక్తి పేరు తప్పనిసరిగా ఒకటికి రెండుసార్లు చెక్ చేసుకోవాలి. అలాగే వారి మొబైల్ నెంబర్ కూడా తనిఖీ చేసుకోవాలి. కొన్నిసార్లు పొరపాటున, తొందరపాటులో ఒకరికి పంపబోయి మరొకరికి పంపించే అవకాశం ఉంటుంది. వేరే వ్యక్తికి పంపితే డబ్బులు తిరిగి రాకపోవడం వల్ల ఆర్థికంగా నష్టం జరుగుతుంది. దీంతో పంపించేటప్పుడు జాగ్రత్త పడటం వల్ల ఇబ్బందులు ఉండవు.

**4 / 5**

ఇక మీరు ఎంత మొత్తం పంపించాలనుకుంటున్నారో.. ఆ అమౌంట్‌ను చెక్ చేసుకోవాలి. కొన్నిసార్లు తప్పుగా అమౌంట్ ఎంటర్ చేస్తే నష్టం జరిగే అవకాశముంటుంది. దీంతో పంపించాల్సిన మొత్తాన్ని కూడా చెక్ చేసుకోవాలని ఆర్బీఐ సూచిస్తోంది. డిజిటల్ పేమెంట్ చేస్తూనే ఉండండి, కానీ... కొంచెం జాగ్రత్తగా ఉండండి అంటూ ఆర్బీఐ సూచిస్తోంది.

# గ్యాస్ వినియోగదారులకు ఇదే లాస్ట్ ఛాన్స్ రేపటితో ముగియనున్న డెడ్ లైన్ కేంద్రం అలర్ట్











ఇంట్లో గ్యాస్ సిలిండర్ వాడుతున్నవారికి అలర్ట్. మీ కనెక్షన్‌కు సంబంధించి ఈకేవైసీ పూర్తి చేయాల్సి ఉంటుంది. దీనిని కేంద్ర ప్రభుత్వం తప్పనిసరి చేసింది. గ్యాస్ సరఫరాలో అక్రమాలను, బ్లాక్ మార్కెటింగ్‌కు అడ్డకట్ట వేసి నిజమైన లబ్దిదారులకు గ్యాస్ అందించేందుకు ఈ నిర్ణయం తీసుకుంది.

ఎల్పీజీ గ్యాస్ కనెక్షన్లు ఉన్నవారికి బిగ్ అలర్ట్. గ్యాస్ ఈకేవైసీ ప్రక్రియ పూర్తి చేసేందుకు కేవలం రెండు రోజులు మాత్రమే సమయం ఉంది. ఈ రోజు, రేపు మాత్రమే గడువు ఉంది. ఆగస్ట్ 31కల్లా కేవైసీ పూర్తి చేయాలని కేంద్ర ప్రభుత్వం డెడ్ లైన్ విధించింది. రేపటితో గడువు ముగియనున్న క్రమంలో ఇంకా పూర్తి చేయనివారు వెంటనే కేవైసీ ప్రక్రియ కంప్లీట్ చేయాలి.

**1 / 5**

కేవైసీ ప్రాసెస్ పూర్తి చేయకపోతే గ్యాస్ సబ్సిడీ కట్ అవ్వడంతో పాటు గ్యాస్ డెలివరీలో ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశముందని తెలుస్తోంది. తొలుత ఆగస్ట్ 16వ తేదీ వరకు సమయం ఇవ్వగా.. ఆ తర్వాత ఆగస్ట్ 23 వరకు పొడిగించారు. అయితే కేవైసీ చేయడంలో సాంకేతిక సమస్యలు, సర్వర్ ఇష్యూలు రావడంతో ఆగస్ట్ 31 వరకు పొడిగించారు. ఇంకోసారి గడువు పొడిగించే ఛాన్స్ ఉండకపోవచ్చు

**2 / 5**

మీరు కనెక్షన్ తీసుకున్న గ్యాస్ కంపెనీకి సంబంధించిన సమీపంలోని కార్యాలయానికి వెళ్లి పూర్తి చేయవచ్చు. బయోమెట్రిక్ ద్వారా కేవైసీ పూర్తి చేయాల్సి ఉంటుంది. మీ ఆధార్ కార్డు, గ్యాస్ పాస్ బుక్ తీసుకెళ్లాలి. మీ ఫేస్ లేదా ఫింగర్ ప్రింట్ ద్వారా కేవైసీ ప్రాసెస్ పూర్తి చేస్తారు. ఇక కస్టమర్లు ఆన్‌లైన్‌లో కూడా మొబైల్ ద్వారా కేవైసీ ప్రక్రియ పూర్తి చేయవచ్చు.

**3 / 5**

మీ గ్యాస్ కంపెనీకి సంబంధించిన యాప్ లేదా వెబ్ సైట్ ఓపెన్ చేయండి. అందులో కేవైసీ అనే ఆప్షన్ కనిపిస్తుంది. ఆ ఆప్షన్‌పై క్లిక్ చేయండి. మీ ఆధార్ నెంబర్, గ్యాస్ కనెక్షన్ నెంబర్ నమోదు చేయండి. అనంతరం ఆధార్ ఫేస్ ఆర్డీ యాప్ ఓపెన్ చేయండి. యాప్ ద్వారా మీ ముఖం స్కాన్ చేయండి. అనంతరం సబ్మిట్ చేస్తే మీ గ్యాక్ ఈకేవైసీ పూర్తవుతుంది.

**4 / 5**

ఇప్పటికే గ్?్యస్ కేవైసీ పూర్తి చేసినవారు మరోసారి చేయాల్సిన పని లేదని గ్యాస్ కంపెనీలు చెబుతున్నారు. పూర్తి చేయనివారికి ఎస్ఎంఎస్ రూపంలో సమాచారం అందిస్తున్నారు. ఈమెయిల్స్ కూడా పంపిస్తున్నారు. గడువులోగా పూర్తి చేయకపోతే గ్యాస్ సబ్సిడీ కోల్పోతారని హెచ్చరిస్తున్నాయి. వెంటనే పూర్తి చేయాలని కోరుతున్నాయి.

# ఫోన్ నీళ్లలో పడిందా? బియ్యంలో పెట్టే తప్పు అస్సలు చేయకండి ఈ 4 పనులు చేస్తే చాలు!





ఈ రోజుల్లో చాలా మంది తమ సెల్ ఫోన్‌లను బాత్రూమ్ వంటి ప్రదేశాలకు కూడా తీసుకువెళ్తున్నారు. లేదా వర్షాకాలంలో బైక్‌పై వస్తున్నప్పుడు సాధారణంగా వర్షపు నీటిలో తడుస్తుంటుంది. లేదా పొరపాటున నీటిలోపడిపోతుంటుంది. మీ సెల్ ఫోన్ తడిసిపోతే చేయకూడని తప్పులు ఈ రోజుల్లో చాలా మంది తమ సెల్ ఫోన్‌లను బాత్రూమ్ వంటి ప్రదేశాలకు కూడా తీసుకువెళు_న్నారు. లేదా వర్షాకాలంలో బైక్‌పై వస్తున్నప్పుడు సాధారణంగా వర్షపు నీటిలో తడుస్తుంటుంది. లేదా పొరపాటున నీటిలోపడిపోతుంటుంది. మీ సెల్ ఫోన్ తడిసిపోతే చేయకూడని తప్పులు, అనుసరించాల్సిన పద్ధతులు ఉన్నాయి. అప్పుడు మొబైల్ సేఫ్‌గా ఉంటుంది. లేకుండా పనికి రాకుండా పోతుందని గుర్తించుకోండి. అవేంటో తెలుసుకుందాం..

### ఈ తప్పులు చేయకండి:

నోటితో ఊదడం: ఛార్జింగ్ పోర్ట్ లోపల ఉన్న నీటిని బయటకు తీయడానికి, మనం సాధారణంగా నోటితో గట్టిగా ఊదుతాము. ఇలా చేయడం తప్పు. మీరు ఇలా ఊదినప్పుడు గాలి పీడనం లోపల ఉన్న నీటిని మరింత లోపలికి నెట్టి, దానిని డిస్‌ప్లే, మదర్‌బోర్డ్‌లోకి చేరేలా చేస్తుంది. ఆల్కహాల్ లేదా రసాయనాలతో తుడవడం : ఆల్కహాల్ లేదా శానిటైజర్ నీటి కంటే వేగంగా ఆవిరైపోయినప్పటికీ అవి స్క్రీన్‌ను పూర్తిగా పాడుచేయగలవు. అంతేకాక ఫోన్ లోపల ఉండే అంటుకునే పదార్థాలను కూడా కరిగించగలవు. నేటి ఆధునిక ఫోన్‌లు IP67 లేదా IP68 సర్టిఫికేషన్ పొందిన వాటర్‌ప్రూఫ్ ఫోన్‌లుగా వస్తున్నాయి. దీని ఫలితంగా చాలా మంది తమ ఫోన్‌లు తడిచిన తర్వాత వాటిని తుడవకుండానే ఉపయోగిస్తారు. అయితే వర్షపు నీటిలోని ఆమ్లత్వం, లవణత్వం వంటి కారకాల వల్ల ఫోన్‌లోని స్పీకర్ గ్రిల్స్ నెమ్మదిగా పాడు చేయవచ్చు. మైక్రోవేవ్ ఓవెన్ లేదా ఎండకు..: ఫోన్‌ను ఆరబెట్టే నెపంతో కొంతమంది దానిని గంటల తరబడి మైక్రోవేవ్ ఓవెన్‌లో లేదా నేరుగా ఎండలో పెట్టే ప్రయత్నం చేస్తుంటారు. మీరు దానిని ఓవెన్‌లో పెడితే మరుక్షణమే ఫోన్ పేలిపోతుంది. ఎండలో వదిలేస్తే స్మార్ట్‌ఫోన్‌లలోని లిథియం-అయాన్ బ్యాటరీలు అధిక వేడికి కరిగిపోతాయి లేదా శాశ్వతంగా దెబ్బతింటాయి. హెయిర్ డ్రైయర్‌తో ఆరబెట్టడం: హెయిర్ డ్రైయర్ నుండి వెలువడే తీవ్రమైన వేడి మీ స్మార్ట్‌ఫోన్‌లోని చిన్న ఎలక్ట్రానిక్ భాగాలను, కెమెరా లెన్స్‌లను కరిగించగలదు. అంతేకాకుండా దాని అధిక వేగంతో కూడిన గాలి ఫోన్ పైభాగంలో ఉన్న నీటిని మరింత లోపలికి నెట్టగలదు. బియ్యం కుండలో పాతిపెట్టడం: ఇది పాత బేసిక్ మోడల్ ఫోన్‌లకు సరిపోవచ్చు. అయితే ఇది నేటి ఆధునిక స్మార్ట్‌ఫోన్‌లకు తగినది కాదు. బియ్యంలోని చిన్న రేణువులు, పిండి, ధూళి ఫోన్ ఛార్జింగ్ పోర్ట్, స్పీకర్ రంధ్రాలు, హెడ్‌ఫోన్ జాక్‌లో ఇరుక్కుపోవచ్చు. వెంటనే ఛార్జింగ్ పెట్టొద్దు: మీ ఫోన్ తడిచిన వెంటనే ఛార్జర్‌కు పెట్టవద్దు. అలా చేయడం వల్ల విద్యుత్ షాక్ తగిలి, ఫోన్ పేలిపోవచ్చు లేదా దానిలోని ఎలక్ట్రానిక్ భాగాలు పూర్తిగా దెబ్బతినవచ్చు.

### చేయవలసిన పనులు:

సిమ్ కార్డ్ ట్రేను తీసివేయడం: ఫోన్‌ను శుభ్రమైన గుడ్డతో తుడిచిన తర్వాత మీరు ముందుగా సిమ్ కార్డ్ ట్రేను తీసివేయాలి. దీనివల్ల ఫోన్ లోపల గాలి పీడనం తగ్గి, లోపల ఉన్న తేమ మరింత సులభంగా బయటకు పోతుంది.

**వాక్యూమ్ క్లీనర్‌ను ఉపయోగించడం:** మీరు ఫోన్ రంధ్రాల దగ్గర తక్కువ శక్తి గల వాక్యూమ్ క్లీనర్‌ను ఉంచితే, అది లోపల ఉన్న నీటి బిందువులను సులభంగా పీల్చేస్తుంది.

**సహజంగా ఆరబెట్టడం:** ఫోన్ లోపల ఉన్న నీటిని ఆరబెట్టడానికి అత్యంత సురక్షితమైన మార్గం ఏమిటంటే దానిని పరుపు దుప్పటి వంటి ఒక పత్తి గుడ్డపై ఉంచండి. ఆ తర్వాత ఫ్యాన్‌ను ఆన్ చేసి, దానిని 24 గంటల పాటు అలాగే వదిలేయండి.

**ఉప్పు నీటిలో లేదా మురుగునీటిలో పడితే:** మీ ఫోన్ మురుగునీటిలో లేదా ఉప్పునీటిలో పడితే వెంటనే దాన్ని స్విచ్ ఆఫ్ చేసి, దాని ఉపరితలాన్ని శుభ్రమైన, తాజా నీటితో తేలికగా తుడవండి. లేకపోతే ఉప్పు, మురికి ఫోన్ లోపల ఉన్న రాగి తీగలను నెమ్మదిగా తుప్పు పట్టించి దానిని పూర్తిగా నాశనం చేస్తాయి.

## సీతారామచంద్రస్వామివారిని దర్శించుకున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా ఎమ్మెల్యేలు




**భద్రాచలం సెప్టెంబర్ 4పోరు తెలంగాణ జిల్లా ప్రతినిధి కూరపాటి దాసు:** భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారిని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు, జారె ఆదినారాయణ దర్శించుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు, అర్చకులు వారికి ఘన స్వాగతం పలికారు. స్వామివారి దర్శనం అనంతరం ఆలయంలో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనులను మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యేలు పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకటరావు, జారే ఆదినారాయణతో కలిసి పరిశీలించారు. మాడవీధులు, గోశాల, ఉత్తర ద్వారం ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆలయ అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్ష నిర్వహించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, అభివృద్ధి పనుల్లో నాణ్యతతో పాటు వేగం కూడా ఉండాలని అధికారులకు సూచించారు. భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు అందేలా ఆలయ అభివృద్ధి పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని ఆదేశించారు. ఆలయ అభివృద్ధి పనులను నిర్ణీత సమయంలో పూర్తి చేసేలా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని మంత్రి స్పష్టం చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పనులను నాణ్యతా ప్రమాణాలతో వేగంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్, ఐటీడీఏ పీవో రాహుల్, సబ్ కలెక్టర్, జిల్లా డిసిసిఅధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, ఆలయ అధికారులు, అర్చకులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన దంపతులకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆశీస్సులు



**బూర్గంపాడు సెప్టెంబర్ 4 పోరు తెలంగాణ జిల్లా ప్రతినిధి కూరపాటి దాసు:** కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రముఖ పారిశ్రామిక వేత పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి కుటుంబంలో ఇటీవల జరిగిన వివాహ వేడుక సందర్భంగా నూతన దంపతులను ఆశీర్వదించేందుకు రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుక్రవారం లక్ష్మీపురం గ్రామంలోని పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి నివాసానికి ప్రత్యేకంగా విచ్చేశారు. ఈ సందర్భంగా లిమంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నూతన దంపతులను ఆప్యాయంగా పలకరించి ఆశీర్వదించారు. వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో కొనసాగాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి కుటుంబ సభ్యులతో ఆత్మీయంగా ముచ్చటించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెంట లిఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు , ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఎమ్మెల్యే కోరం కనకయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పోతిరెడ్డివెంకటేశ్వరరెడ్డి జిల్లా కలెక్టర్ అంకిత్ ఐటీడీఏ పీవో భద్రాచలం సబ్ కలెక్టర్ జిల్లా డిసిసి అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి లి రాకతో పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి నివాసంలో సందడి నెలకొంది. కుటుంబ సభ్యులు, బంధువులు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఇల్లు కళకళలాడింది. మంత్రి నూతన దంపతులను స్వయంగా ఆశీర్వదించడంతో కుటుంబ సభ్యుల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి.

## ఓదెల లో వెన్న తింటున్న చిలిపి కృష్ణుడు



**పోరు తెలంగాణ ఓదెల ప్రతినిధి రవీంద్ర చారి:** ఓదెల మండల కేంద్రంలో కృష్ణాష్టమి సందర్భంగా కృష్ణుని వేషధారణలో ఆర్టిజన్ కాలనీలోని రుద్ర సింహాద్రి ని కృష్ణుని వేషాధరణ లో ముస్తాబు చేసిన తల్లి చిన్ని కృష్ణుడు బుడిబుడి అడుగులు వేస్తుంటే తల్లి మురిసిపోయింది. చిన్ని చిన్ని పాదాలతో ఇల్లంతా సందడి చేస్తుంటే తల్లిదండ్రులు ఎంతో సంబరపడుతున్నారు. చిలిపి కృష్ణునీ పరుగులు చూస్తుంటే సందడే సందడిగా మారింది వెన్న తింటున్న చిలిపి కృష్ణుడు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్ల సీజ్ ఇద్దరిపై కేసు నమోదు



**పోరు తెలంగాణ, మంచిర్యాల, సెప్టెంబర్ 4:** అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను భీమారం పోలీసులు పట్టుకొని సీజ్ చేశారు. భీమారం ఎస్సై ఎ.రాజేందర్ మాట్లాడుతూ తేదీ 03-09-2026 రోజున రాత్రి 10:00 గంటలకు జైపూర్ మండలం శెట్పల్లి గ్రామ శివారులోని గోదావరి నది నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను ట్రాక్టర్ల ద్వారా తరలిస్తున్నట్లు సమాచారం అందడంతో భీమారం పోలీసులు అప్రమత్తమై తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను భీమారం మండలం అరేపల్లి గ్రామ శివారులో పోలీసులు పట్టుకొని సీజ్ చేశారు అని తెలిపాడు. ఈ ఘటనకు సంబంధించి శెట్పల్లి గ్రామానికి చెందిన కుమ్మరి కిరణ్, తలారి హరీష్ అనే ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని, అక్రమంగా ఇసుక తరలించినందుకు వారిపై కేసు నమోదు చేశారు. అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలించడం, ప్రభుత్వ వనరులను దుర్వినియోగం చేయడం వంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని భీమారం ఎస్.ఐ. ఏ. రాజేందర్ తెలిపారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుకను తవ్వడం, తరలించడం లేదా అక్రమ రవాణాకు పాల్పడే వారిపై నిరంతరం నిఘా కొనసాగుతుందని, ప్రజలు అక్రమ ఇసుక రవాణా గురించి పోలీసులకు సమాచారం అందించాలని ఎస్.ఐ కోరారు.

## అన్ని వర్గాలను విస్మరిస్తున్న ప్రజా పాలన

హామీలను నెరవేర్చే వరకు పోరాటం..

బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆంగోత్ రాజు నాయక్..





**మహేశ్వరం, సెప్టెంబర్ 4,పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి:** ప్రజా పాలనలో ప్రజలకు న్యాయం జరగడంలేదని అన్ని వర్గాల ప్రజలను విస్మరించడం జరుగుతుందని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆంగోత్ రాజు నాయక్ ధ్వజమెత్తారు. శుక్రవారం మహేశ్వరం మండల కేంద్రంలో వెయ్యి రోజుల కాంగ్రెస్ ప్రజా పాలన సందర్భంగా సహకార బ్యాంక్ చైర్మన్ మంచె పాండు యాదవ్, వైస్ చైర్మన్ దేవరంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి తో కలిసి నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆదేశం మేరకు భారీ ర్యాలీని నిర్వహించి వంట వార్పును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో తెలంగాణ అంటే సంక్షేమం, అభివృద్ధి ఉండేదని తెలిపారు. ఇప్పుడు సంక్షేమాన్ని అభివృద్ధిని గాలికి వదిలి ప్రజా పాలన పేరుతో ప్రజల సమస్యలను పట్టించుకునే వారే లేరని ఆయన ధ్వజమెత్తారు. మూడు సంవత్సరాల కాలంలో రైతులను నిరుద్యోగులను అన్ని వర్గాల ప్రజలను విస్మరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ఉపాధ్యక్షుడు లక్ష్మీనరసింహారెడ్డి, సర్పంచులు మునగపాటి నవీన్, బందారు లింగం, మోతిలాల్ నాయక్, జగదీష్, మంజుల చత్రు నాయక్, సుజాత మోతిలాల్ నాయక్, జ్యోతి కుమార్, పోతుల మల్లమ్మ నర్సింగ్ పటేల్, భామినిదేవుల నాయక్, ఉప సర్పంచ్ జోరల రమేష్ నాయకులు కరోల్ల చంద్రయ్య ముదిరాజ్, అంబయ్య యాదవ్, ఆదిల్ అలీ, కాడమోని ప్రభాకర్, పోల్కం బాలయ్య, ఎంఏ సమీర్, సుధాకర్ రెడ్డి, శ్రీశైలం, గుత్తి పాండు, ధార జంగయ్య మాజీ ప్రజా ప్రతినిధులు,బీఆర్ఎస్ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం 420 హామీలతో అధికారంలోకి వచ్చింది

### బీబీ పేటలో గులాబీ మయంగా మార్చిన బీఆర్ఎస్ శ్రేణులు..

### నియోజకవర్గ నలుమూలల నుండి తరలివచ్చిన బిఆర్ఎస్ శ్రేణులు..

### మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్..



**కామారెడ్డి ప్రతి నిధి; సెప్టెంబర్ 04 (పోరు తెలంగాణ న్యూస్);** కాంగ్రెస్ ప్రభుత్వం 420 హామీలతో గత ఎన్నికలలో మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి పింఛన్ల వ్యవహారంలో చేతగాని ప్రభుత్వంగా రేవంత్ రెడ్డి సర్కార్ అధికారంలో కొనసాగుతుందని మాజీ ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ అన్నారు. ఆసరా పింఛన్లు మహిళలు, వృద్ధులు, వికలాంగుల సదస్సులో భాగంగా వంట వార్పులో పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడారు. రేవంత్ రెడ్డి సర్కార్ 6 ఆరు గ్యారెంటీలు 420 హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ వెయ్యి రోజుల దగా తో ప్రజలను వంచిందని విమర్శించారు. వెయ్యి రోజుల దగపై పార్టీ ఆధ్వర్యంలో బీబీపేట్ మండల కేంద్రంలోని ఎస్ ఆర్ ఎమ్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో ఈ సందర్భంగా మాట్లాడుతూ. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ,పెన్షన్లు, ఉద్యోగాలు ,సాగునీటి రంగం, విద్యుత్, నిరుద్యోగం యూరియా యాప్, ప్రతి రంగంలో ప్రజలకు పెడుతున్న ఇబ్బందులను దుయ్యబట్టారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం 420 హామీల ప్రజలను బూరిడీ కొట్టించే, మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత వాగ్దానాలు మరిచి ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. రైతులకు ఆగస్టు నుండి ప్రమాద బీమా ఇన్సూరెన్స్ రెన్యువల్ చేయలేని చేతకాని ప్రభుత్వం అని, ప్రజలను, రైతులను మోసపూరిత మాటల హామీలను ఇస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ, బిజెపిలను ఓడించడానికి, బీ ఆర్ఎస్ ప్రభుత్వం చేసిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలదీస్తూ పార్టీ ఆదేశాల మేరకు రోజుకో నిరసనను అనుసరించి పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రేమ్ కుమార్, సీనియర్ నాయకులు నల్లవెల్లి అశోక్, జూకంటి మోహన్ రెడ్డి, మాజీ ఎంపీపీ బాలమణి, గంధ్ర మధుసూదన్ రావు, బాయికాడి బాలయ్య, కుంచాల శేఖర్, జోక్ ఆంటి ప్రభాకర్, బాలరాజ్ గౌడ్, కౌన్సిలర్ ఎరుగంటి స్వప్న, ఆఫ్టర్ ,శ్రీనివాసరావు, కామారెడ్డి వైస్ చైర్ పర్సన్ కాసాల్రా గోదావరి,,కుంభాల రవి, మన్సూర్,జెర్సీ నర్సింలు,మామిళ్ల లక్ష్మణ్, గిరిగంటి లక్ష్మణ్,స్వప్న, పిట్ల వేణు. కృష్ణాజిరావు, మాసుల లక్ష్మీనారాయణ, పార్టీ ప్రతినిధి బలవంతరావు మాచారెడ్డి దోమకొండ బీబీపేట రాజంపేట కామారెడ్డి భిక్కనూర్ మండలాల పార్టీ అధ్యక్షులు మాజీ ఎంపీపీలు మాజీ జెడ్పిటిసిలు పాల్గొన్నారు.

## దళిత మహిళా వార్డు సభ్యురాలిపై సర్పంచ్ జీడిపల్లి నర్సింహా రెడ్డి వర్గం కక్షసాధింపు అధికారులకు, ఎస్సీ, కమిషన్‌కు బాధితురాలు ప్రత్యూష ఫిర్యాదు




**కామారెడ్డి జిల్లాప్రతి నిధి :సెప్టెంబర్. 04(పోరు తెలంగాణ న్యూస్:):** కామారెడ్డి జిల్లా, పాల్వంచ మండలం, ఫరీద్‌పేట గ్రామానికి చెందిన 9వ వార్డు ఎస్సీ మహిళా వార్డు సభ్యురాలు దేవోల్లా ప్రత్యూషపై గ్రామ సర్పంచ్ జీడిపల్లి నర్సింహా రెడ్డి మరియు ఆయన అనుచరులు నిరంతరం కక్షసాధింపు చర్యలకు పాల్పడుతూ తీవ్ర వేధింపులకు గురిచేస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ అధికారులు, మంత్రులు, ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌లు, గ్రామ ప్రజలు మరియు అధికారులకు ఆమె తన లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు. ఫరీద్ పేట్ గ్రామంలో ఎస్సీ మహిళా రిజర్వేషన్ కింద వార్డు సభ్యురాలిగా గెలుపొందినప్పటి నుండి గ్రామ సర్పంచ్ జీడిపల్లి నరసింహారెడ్డి, ఉపసర్పంచ్ కోల బాలగౌడ్, ప్రభుత్వ ఉద్యోగైన ఉపాధ్యాయుడు కొంగల వెంకటి, మరియు 2వ వార్డు సభ్యురాలి భర్త కంతం సిద్ధారాములు వ్యక్తిగత కక్షలతో తనను వేధిస్తున్నారని తెలిపారు. గత మార్చి నెలలో తాను ఎస్సీ కులానికి చెందినదాన్ని కాదంటూ, ఎస్సీ కోటాను రద్దు చేసి వార్డు మెంబర్ పదవి నుంచి తొలగించాలని జిల్లా కలెక్టర్ ప్రజావాణిలో కంతం సిద్ధారాములు సర్పంచ్ జీడిపల్లి నర్సింహా రెడ్డి అండదండలతో తప్పుడు ఫిర్యాదు చేశారని పేర్కొన్నారు. ఆ సమయంలో పలు గొడవలు, కేసులు, బైండోవర్‌లు జరిగాయని, కలెక్టర్ ఆదేశానుసారంగా అధికారులు తాము ఎస్సీ షెడ్యూల్ కులానికి చెందిన వారమని అధికారికంగా ధ్రువీకరించినప్పటికీ వారి తీరు మారలేదని తెలిపారు. అయినప్పటికీ విసిగిపోకుండా, సచివాలయంలో సైతం మళ్లీ అవే తప్పుడు ఫిర్యాదులు చేస్తూ దళిత జాతికి చెందిన ఒక మహిళా ప్రజాప్రతినిధిని మానసికంగా కుంగదీస్తున్నారని వాపోయారు. మహిళలను వేధిస్తూ, కులంపేరుతో అణగదొక్కాలని చూస్తున్న సర్పంచ్ జీడిపల్లి నరసింహారెడ్డి, ఉపసర్పంచ్ బాలా గౌడ్, ప్రభుత్వ టీచర్ కొంగల వెంకట్, కంతం సిద్ధారాములుపై ఇప్పటికే పోలీస్ స్టేషన్‌లో మరియు జాతీయ ఎస్సీ కమిషన్‌కు ఫిర్యాదు చేయడం జరిగిందని ఆమె వెల్లడించారు. కావున ఇప్పటికైనా అధికారులు, ముఖ్యమంత్రి, ఎస్సీ, ఎస్టీ కమిషన్ స్పందించి మహిళలను వేధిస్తున్న వీరిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుని తనకు తగిన న్యాయం చేయాలని బాధితురాలు డి. ప్రత్యూష కోరారు.

## మహిళ సంఘం భవనాలకు స్థలం పరిశీలన





**కామారెడ్డి జిల్లా ప్రతి నిధి సెప్టెంబర్ 4(పోరు తెలంగాణ న్యూస్):** ప్రభుత్వం మహిళల అభివృద్ధి, అభ్యున్నతి కోసం వ్యవసాయ గోదాంలు మరియు మొక్కజొన్న ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు లో భాగంగాదోమకొండ మండలానికి హైదరాబాద్ నుండి ఇక్రిశాట్ సైంటిస్ట్ హర్షవర్ధన్ రావడం జరిగింది. ఐకెపి సిబ్బందితో మాట్లాడుతూ మహిళ రైతులు పండిస్తున్న పంటలను కొనుగోలు మరియు అమ్మకాలు చేస్తున్న క్రమంలో సరియైన ధర పొందడానికి ఈ గోదాంలు ఉపయోగపడతాయి. పంటల సాగు ద్వారా వచ్చే విత్తనాలను ప్రాసెసింగ్ చేసి, ప్యాక్ చేసి మహిళా పారిశ్రామిక వేత్తలను చేయాలని ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉందని తెలిపారు. రెండు యూనిట్లు ఏర్పాటు చేయు స్థలాన్ని పరిశీలించడం జరిగింది. పనులు త్వరగా పూర్తి చేసి మహిళలకు అందుబాటులోకి తీసుకు రావాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ సురేష్ కుమార్, ఇక్రిశాట్ కో ఆర్డినేటర్లు లక్ష్మీకాంత్, యశ్వంత్, జీజీపీ అశోక్, ఏపీఎం శ్రీనివాస్, పిపీసీ సీఈఓ రవి కుమార్,వివోఏ హేమలత తదితరులు పాల్గొన్నారు.

## ఉకే శిరీష కుటుంబానికి అండగా మంత్రి పొంగులేటి ఎమ్మెల్యేలు పాయం , జారే కోరం తెల్లం



**ములకలపల్లి సెప్టెంబర్ 4 పోరు తెలంగాణ జిల్లా ప్రతినిధి కూరపాటి దాసు:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం చౌటిగూడెం గ్రామానికి చెందిన ఉకే శిరీష ఇటీవల హైదరాబాద్‌లో దారుణ హత్యకు గురైన నేపథ్యంలో రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆమె స్వగ్రామానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా శిరీష కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి ధైర్యం చెప్పారు. ప్రభుత్వం తరఫున రూ.5 లక్షల ఆర్థిక సహాయం చెక్కును, అలాగే ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రాలను బాధిత కుటుంబానికి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అందజేశారు. ఆదివాసీ కుటుంబానికి చెందిన శిరీష కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని, బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. హైదరాబాద్ తుక్కుగూడలో చోటుచేసుకున్న శిరీష హత్య ఘటన అమానుషమని, మానవ రూపంలో ఉన్న మృగం చేసిన దారుణ హత్యగా పేర్కొంటూ సభ్య సమాజం తలదించుకునే ఘటన అని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై సీపీతో ఫోన్‌లో మాట్లాడిన మంత్రి , ఘటనకు బాధ్యుడైన వ్యక్తిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా శిరీష నివాసం ఉన్న ఆసుపత్రి వసతి గృహంలో సమగ్ర విచారణ చేపట్టి, నిర్లక్ష్యం జరిగినట్లు తేలితే ఆసుపత్రిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బాధిత కుటుంబానికి తగిన న్యాయం జరిగేలా ముఖ్యమంత్రి తో మాట్లాడుతానని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు. శిరీష కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని, కుటుంబానికి అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని భరోసా కల్పించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు పాయం వెంకటేశ్వర్లు , జారే ఆదినారాయణ తెల్లం వెంకట్రావు , కోరం కనకయ్య జిల్లా కలెక్టర్ అంకిత్ స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు





**పోరు తెలంగాణ, మంచిర్యాల, సెప్టెంబర్ 4:** శ్రీకృష్ణ జన్మాష్టమిని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాలను పూలు, విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించి, శ్రీకృష్ణుడికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు, అర్చనలు నిర్వహించారు. జన్మాష్టమి వేడుకల్లో భాగంగా చిన్నారులు శ్రీకృష్ణుడు, రాధ వేషధారణలో అలరించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భజనలు, కీర్తనలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. శ్రీకృష్ణుడి జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఈ వేడుకలు భక్తులను ఆకట్టుకున్నాయి.